Reg. No. 1118. విడివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Monday, 31-5-43 No. 50

అట్టూ అమెరికను వశమైనది

18 రోజుల యుద్ధఫలితము

టోకియో, మే 30:—

జపాను సైనికాధికారు లిటుల ప్రకటించిరి:—

"అట్టూదీవిలోనున్న మాసేన సర్వనాశనమైనది. సైనికాధికారులు సైనికులు అందరు మరణించిరని నమ్మరలసివచ్చుచున్నది."

అట్టూ అమెరికను వశమైనది

వాషింగ్టను, మే 30:—

"అట్టూలో మేము జయించితిమి" అని, అమెరికా సంయుక్తరాష్ట్రముల యుద్ధశాఖను సంబంధించిన కర్నల్ ఎన్నెస్టుమూయీ గారు, నేడు వెలువడిన అమెరికను ప్రకటనకు వ్యాఖ్యానముచేయుచు రేడియో ద్వారా ప్రసంగించిరి.

అమెరికా జపాను మార్గమున ముఖ్యమగు దీవి

అట్టూదీవి, అమెరికా సంయుక్తరాష్ట్రాలనుండి జపానుకు పోవుమార్గమున నున్నది. దీనిని ఆక్రమించుటవల్ల అమెరికనులు జపానుకు ఇదివరకున్న సమీపమునకు వచ్చుచున్నారు. అట్టూను జపానువారాక్రమించి ఇప్పటికి ఏడాదియైనది. ఇప్పుడు 18 రోజుల యుద్ధములో అమెరికనులు దానిని శత్రువు దగ్గరనుండి ఊడలాగికొనిరి.

జపాను ముఖ్యపట్టణమునకు 1850 మైళ్లదూరము

జపాను ముఖ్యపట్టణమగు టోకియో, అట్టూదీవికి 1850 మైళ్లదూరము మాత్రమే. అట్టూనుండి అమెరికను బాంబరువిమానములు టోకియోపైకిపోయి ఆ నగరమును నిరంతరమగు దాడులకు గురిచేయుచుండగలవు.

కిస్కాదీవినిదాటి దానిని వదలి, ప్రక్కవైపుగావచ్చి అమెరికనులు అట్టూలో ప్రవేశించిరి. కిస్కాలో 10 వేలజపానుసేనఉన్నది. మార్చి 1 వ తేదినుండి అమెరికను విమానములు కిస్కాపై రెండువందలసార్లు దాడిగావించెను.

ఈ విషయమై వాషింగ్టనునుండి అమెరికను అధికారులిటుల ప్రకటించిరి:—

"అల్యూషియను దీవుల కూటమిలోని అట్టూలో జపానుసేనను మట్టుపెట్టితిమి. అచ్చటచ్చట కొలదిమంది శత్రుసైనికుల మాత్రము మిగిలియున్నారు.

28 వ తేది ఫిష్‌హుక్ కొండతూర్పుభాగము ఉత్తరభాగము శత్రురహిత మైనవి. 29 వ తేది చికగాఫ్ లోయలో ఎదురుదాడి సాగించి జపానుసేనలో చాలామంది నాశనమైరి. చాలా కొద్దిమందిమాత్రము మిగిలిరి. వాతావరణస్థితి సరిగా లేకపోవుటవల్ల అమెరికను విమానములు పనిచేయలేదు."

జర్మనీ వార్తాసంఘ ప్రకటన

జర్మను ప్రభుత్వ వార్తాసంఘ మిట్రింది వివరముల దెలుపుచున్నది.

"నిన్నరాత్రి అఖరుసారి నిలువబడుటకు అట్టూలో జపానుసేన ప్రయత్నించెను. గాయపడుటవల్ల ఈ ప్రయత్నములో పాల్గొనినవారు చాలామంది మరణించిరని అనుకొనవచ్చును. అట్టూలోనుండిన మొత్తం జపానుసేన రెండువేలు. సేనాధిపతిపేరు యాసూయోయము కుజ్జిగారు."

పై ప్రకటనలనుబట్టి అట్టూలోని శత్రుసేన ఓడిపోయి అత్యధికభాగము నాశనమైనదనియు అమెరికను లీదీవిని ఆక్రమించుకొనకుండ ఇక ప్రతిఘటన ముండదనియు అర్థము చేసికొనవచ్చును.



న్యూగినీకి వచ్చు శత్రునావముంపు

లేప్రాంతాను మిత్రసేనల సమీకరణము

వాషింగ్టను, మే 30:—

నిన్న వాతావరణస్థితి సరిగాలేని సమయముచూచి ఆగడబిడలో ఈశాన్యపు వైపునుండి న్యూగినీలో సప్లయిలను సేనలనుదింపుటకు నాలుగు శత్రునావలు పాటుపడెను. న్యూగినీలోని జేవాకుకు 65 మైళ్ల దూరమున హన్సా సముద్రములో నుండగా మిత్రవిమానములు శుక్రవారంఉదయంవాటినిచూచెను. సాయంత్రమువరకు వాటిని వెన్నాడి సాయంత్రము వాటిపై బాంబులువేసెను. వాటికి సహాయముగానున్న రెండుచిన్న శత్రు యుద్ధనావల కూడ దాడికి గురియైనవి. 5 వేల టన్నుల సప్లయినావ బాంబు ఘాతములకు పొగల మరుగున మంటలమరుగున మరుగుపడెనని మిత్రమండలి ప్రకటనలో కలదు.

బండాసముద్రంలో 6 బోట్లను లాగికొని పోవుచున్న ఒక శత్రునావకు దెబ్బలు తగిలినట్లు ఈ ప్రకటన యెరిగించుచున్నది.

న్యూగినీలో శత్రుసైనిక సంఖ్యాధిక్యత

న్యూగినీలో ఒకొక్కసారి శత్రుసైనికులు ఆస్ట్రేలియనుల కన్న నూరింతలమంది ఉన్నారు. ఐనప్పటికి ఆస్ట్రేలియనులు వెనుదీయుటలేదు. ఒకచోట 500 మంది జపానువారిని 12 గురు ఆస్ట్రేలియనులు చంపిరి. నార్మను ప్లీగారు 75 గురు ఆస్ట్రేలియనులతో రహస్యముగా సలాయువాల్‌నిశత్రు సైనిక శిబిరములచుట్టుపోయి కావలివారిని చంపి శిబిరములలో పడునట్లు చేతితో బాంబులు విసరిరి.

లే సలాయువాలవద్ద మిత్రసన్నాహములు

లే, సలాయువాలలోని శత్రుసేనను తాకుటకు మిత్రసేన ఆయత్తమగుచున్నది.

టిమోరా బిలేబాబోలమీద నిన్న మిత్రవిమాన దాడులు జరిగినవి.

అతి ముఖ్యమగు చైనీయ విజయము

చుంకింగు మార్గమున శత్రువుకు నిరోధము

యుయాంగ్ క్వాన్ చైనీయుల స్వాధీనమైనది

చుంకింగు, మే, 30—

చైనా ముఖ్యపట్టణమగు చుంకింగుకు పోవుటకు యుయాంగ్ క్వాన్‌కనుమ ద్వారమువలె నున్నది హూపేరాష్ట్రంలో యాంట్సీ ప్రదేశమునున్న ఈ కనుమను జపానువారు ఇటీవల వశపరచుకొని, చుంకింగువరకు చెర్లవచ్చునని ఆశపడుచుండగా చైనావారు విజృంభించి రెండువేలమందిని చంపి కనుమను స్వాధీనపరచుకొనిరి. ఈ సంగతిని చైనీయ సైనిక ప్రకటన చాలా ముఖ్యంగా పేర్కొనుచున్నది.

చాంగ్యాంగుకు 7 మైళ్లలో చైనాసేన

యుయాంగ్క్వాను పట్టుకొన్న తర్వాత చైనాసేన తూర్పుగా పురోగమనము సాగించి ఇచాంగుకు దక్షిణమున గల చాంగ్యాంగుకు 7 మైళ్లలో నున్నది. చాంగ్యాంగును 4 రోజుల క్రిందట జపానువారాక్రమించిరి. చాంగ్యాంగునుండి పడమరగా వెడలిన జపానుసేనకు ఈ చైనాసేనకు యుద్ధము తటస్థించవచ్చును.

హూనానులో యుద్ధం

చైనామధ్యభాగంలో హూపేకు దక్షిణమునవున్న హూనానురాష్ట్రంలో శత్రువు సిన్నానుకును విన్సీనుకును పడమర సంరంభము చూపుచున్నాడు.

ఫిలిప్పైన్సుకు క్రొత్త సర్వసేనాని

టోకియో, మే 30:—

ఫిలిప్పైన్సులో జపానుసేనలకు క్రొత్త సర్వసేనానిగా షిజూమీతణకాగారికి బదులు షిరోహోరిగారు నియమితులైరని జపాను వార్తాసంఘము ప్రకటించెను.

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Monday, 31-5-43 No. 50

ఆల్జియర్సులో జిరో, డిగాల్ సమావేశం

ఉభయపక్షాలకు ఏకీభావం కుదిరింది

లండను, మే 30:—

డిగాల్ సేనాని నేడుదయం విమానంలో వచ్చి ఆల్జియర్సులో దిగాడు. జిరాసేనాని విమానాశ్రయమునకు వచ్చి డిగాల్ సేనానికి హృదయపూర్వకమగు స్వాగత మిచ్చాడు.

కాట్రూసేనాని ఉత్తరాఫ్రికాయందలి ప్రముఖులను ఫ్రెంచి అధికారులనూ ఆ సమయమున హాజరైరి.

డిగాల్ సేనాని, జిరోసేనానీ, రేపుమధ్యాహ్నం 2-40 గంటలకు సంప్రదింపులప్రారంభించెదరని ఆల్జియర్సు రేడియోప్రకటించింది. ఫ్రెంచికేంద్ర కార్యసంఘ సమావేశం రేపు ఉదయం 9-30 గంటలకు జరుగునని డిగాల్ సేనాని దెలియజేసెను.

డిగాల్ గారికి జిరోసేనానికీ- ప్రధానాంశము లన్నింటియందును గూడ సంపూర్ణమగు ఏకీభావము కుదిరెనని ఆల్జియర్సు రేడియో ప్రకటించెను.

డిగాల్ ప్రకటన

ఆల్జియర్సునందు దిగిన కొలది నిముషములకే డిగాల్ సేనాని పత్రికాప్రతినిధులతో సంభాషించుచు నిటుల నుడివిరి. "ఫ్రెంచివారు ఒక్కఫ్రాంసుకోసమే పోరాడుచున్నారు. ఫ్రెంచి స్వాతంత్ర్యమునకు భంగము గలిగినచోటనెల్లతిరిగి దానిని పునరద్ధరింపవలసియున్నది. ఇక నియమింపబడబోవు, కేంద్ర కార్యవర్గము సైతికంగాను, బలసంపత్తియందునుగూడ- ఫ్రాన్సు స్వాతంత్ర్యముకొరకు సంగ్రామము సాగించుట కన్ని విధములా శక్తివంతమై యుండవలెను. ఈ కార్యవర్గము, ఫ్రెంచి ప్రజాబాహుళ్యము యొక్క ఆశయములన్నిటిని సమగ్రముగ గుర్తించి సాధించుటకు యత్నింపవలెను."

ఉభయులకూ ఏకీభావం

ఇటీవల నభయపక్షములకును జరుగుచున్న సమాధానసంభాషణలను గురించి, జిరోసేనాని ఇటుల నుడివెనని రాయిటరు విలేఖరి దెలుపుచున్నాడు: "లండనునందలి ఫ్రెంచి సేవనలు కమిటీకిని, అల్జియర్సునందలి ఫ్రెంచి హైకమాండ్‌కును ప్రధానాంశము లన్నిటియందును ఏకీభావము కుదిరెను. అందుచే, నా హృదయమునం చేవిధమగు పాక్షికభావమును లేకుండ—ఉభయపక్షముల బలములను ఫ్రెంచి స్వాతంత్ర్యముకొరకై సమీకరింపవలెనను ఏకైకలక్ష్యముతో-డిగాల్ సేనానిని నేను హృదయపూర్వకముగ నాహ్వానించుచున్నాను. ఇది మాటలకు సమయముగాదు. కార్యపరులము గావలసియున్నది. ఫ్రాన్సు మనకొరకెదురు చూచుచున్నది."

సంయుక్త కేంద్రకార్యసంఘ నియామకం

డిగాల్ సేనానినుండి కొన్ని సూచనలను దెచ్చిన కాట్రూసేనాని, జిరోసేనాని పరిపాలనాధికారులతో నేడు దీర్ఘముగ సంభాషించిరి. డిగాల్‌గారి ప్రతినిధులు రాగానే ఫ్రెంచి స్వాతంత్ర్యముకొరకు పోరాడుటకు గాను - అన్నిపక్షములవారును గల కొత్త కేంద్ర కార్యవర్గమును నియమించుటకు నిశ్చయింపబడెను.

కేంద్రసంఘమున 9 మందిసభ్యులుందురని దెలియుచున్నది. ఈసంఘపు మొదటి సమావేశము రేపు జరుగును.

జార్జెస్ సేనాని ఆగమనం

ఫ్రాన్సునుండి తప్పించుకొని వచ్చిన జెనరలు జార్జెస్‌గారు నేడు ఆల్జియర్సుకు చేరుకొనెను. 1939 లో ఫ్రెంచి వాయవ్య సైనికదళాలకు నాయకుడుగ నుండెను. వీరిపుడుజిరోసేనానిక్రింద పనిచేసెదనని దెలియజేసిరి.

అమెరికాపై జపాను దండయాత్ర!

న్యూయార్కు, మే 31:—

"ఈ సంవత్సరం జూన్, ఆక్టోబరునెలల మధ్య, జపాను అమెరికా పడమటితీరమున సేనలను దింపి దండయాత్రను సాగించుటకు సన్నాహము లొనర్చుచున్నదని నాకు నమ్మకస్తులద్వారా తెలియవచ్చినది" అని, వాషింగ్టనునందలి "కొరియా జాతీయ సంఘ" ప్రతినిధి కిల్యూహాన్ గారు కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ స్టేషనునందు ప్రసంగించుచు పైవిధముగ వెల్లడించెను.

"ఈదాడి లాంఛనార్థము జరుపబడునది గాదు. దెబ్బకొట్టి పారిపోవుపద్ధతిలో నుండదు. అమెరికా సంయుక్తరాష్ట్రముల తీరమున సేనల దింపి ఆక్రమించుకొను కృతనిశ్చయముతో సాగింపబడును" అని ఆతడు ప్రకటించెను.

వెనుక నితడే పెరల్ హార్బరుపై జపాను ఆకస్మికముగ దాడి జరుప నుద్దేశించెనని ముందుగా హెచ్చరించి యుండెను.

గొప్పప్రయత్న అవసరము

విజయసాధన - హాలిఫాక్సుప్రభువు హెచ్చరిక

క్విబెక్, మే 30:—

నేటిరాత్రి క్విబెక్‌నుండి బ్రాడ్‌కాస్టు చేయుచు బ్రిటిషు రాయబారి హాలిఫాక్సు ప్రభువు యిట్లు చెప్పెను: —

విజయముకలుగునని ఆశించుచు మిత్రమండలివారు తమ ప్రయత్నములను తగ్గింపరాదు. ఇంకా మనము చాలాదూరము పోవలసియున్నది. చాలా ఘోరముగా పోరాడవలసియున్నది. ఉత్తర ఆఫ్రికాను మనము నిష్కంటకముగావించియుండవచ్చును కాని ఐరోపాకు స్వాతంత్ర్యము చేకూర్చు ప్రయత్నమును మన మింకను ప్రారంభింపలేదు. చాలా యూబోట్లను మనము ముంచితిమి, ముంచుచున్నాము. కాని మన నౌకావిఘాతములు కూడ యింకను విస్తారముగానే యున్నవి. ఈ సంవత్సరమునుండి జరిగిన సంఘటనలకలన శత్రువుకు అపరిమితమగు నష్టములు కలిగినమాట వాస్తవమే, కాని రష్యా రంగములో నింకను జర్మనీవారికి దాదాపు 200 డివిజనులసేన కలదు. జర్మను సేనయింకను బలీయముగా నున్నది. జపానుతో గూడ మనము పోరాడవలసియున్నది. చైనాలో శత్రువుల ఒత్తిడికి గురియగుచున్న సేనలకు మనము సహాయము పంపవలసియున్నది. జపానువారు కబళించిన దేశములను మనము తిరిగి జయింపవలసి యున్నది. ఈ పనులన్నియు, మనము చేసెదమనుట నిస్సంశయము. కాని యిందుకు చాలా ప్రయత్నము, చాల త్యాగము చేయుటయు, చాల కష్టముల కోర్చుటయు అవసరము.

చెరసాలలో గాంధిగారు చదివిన ప్పుడు, తన్ను కలిసికొనవలెనని జిన్నాను ఆహ్వానించు లేఖను వ్రాయవలెనను ఉద్దేశ్యము ఆయనకు వెంటనే కలిగెను. ఈలేఖను పంప నిరాకరించుచు ప్రకటనగావించుటకు పూర్వము చాలాకాలమువరకు నదిరాష్ట్రీయ కేంద్రప్రభుత్వములవారివద్దనుండి యుండవలెను.

ఉపవాస సమయమున నేను గాంధిగారిని చూచి, జిన్నాతో ఒడంబడికకు వచ్చువిషయమై సంభాషణలు జరిపితిని. గాంధిగారికిని, జిన్నాగారికిని సమావేశము జరుగుచో భారతదేశమునకును ముస్లిమ్‌లీగునకును చాలా లాభదాయకమగు ఫలితములు కలుగునని నమ్ముచున్నాను. ఇట్టి సమావేశము జరుగునట్లు చేయుటకు మనము చేయదగిన ప్రయత్నము లన్నియు చేయవలెను. ఇట్లు చేయనిచో మనధర్మమునకు తప్పినవారమగుదుము.

మార్షల్ స్టాలిన్ లేఖ

అన్నిదేశాలలో ఆమోదం

లండను, మే 30:—

మాస్కోయందలి రాయిటర్ ప్రత్యేక విలేఖరియగు హారోలు కింగుగారికి మార్షల్ స్టాలిన్ వ్రాసినలేఖ, సంకటములను జాపి, మిత్రమండలివారి స్నేహబంధములను దృఢపరుచునూచన యని ప్రపంచమునందలి అన్నిదేశములప్రజలచేతను కొనియాడబడుచున్నది.

రష్యాలో సంతసము

రష్యాయందలి రాయిటర్ ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీని రద్దుచేసిన విషయమై మార్షల్ స్టాలిను రాయిటరుకు వ్రాసిన లేఖ, యుద్ధానంతరము బ్రిటను, అమెరికా సంస్థానములతో స్థిరమగు మిత్రత్వము సాధనముగా నున్నదని రష్యాయందలి సామాన్య ప్రజలు తలచుచున్నారు. నిన్న ఉదయము నాకు అందజేయబడిన ఈ లేఖ అన్ని వార్తాపత్రికలలోను ముఖపత్రమున చాల ఆకర్షణీయముగా ప్రచురింపబడినది. ఇంకా చాలాకాలమువరకు పత్రికలు దీనిని ప్రచురించుచుండును. అనేకచోట సభలలో ఈ లేఖ చర్చింపబడుచుండును. రష్యాలోనన్ని ప్రాంతములకును, విదేశములకు గూడ ఈ లేఖ బ్రాడ్‌కాస్టు చేయబడినది. అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీని రద్దుచేయుటవిషయములో తమ ప్రభుత్వ మవలంబించుచున్న పద్ధతిని గూర్చి రష్యాప్రజలు అత్యంత శ్రద్ధగైకొనుచున్నారు. రెండవరంగ మేర్పడినప్పుడు 25 సంవత్సరములు రష్యా ప్రత్యేకముగా కుండుటవల్ల నేర్పడిన సంశయములు దురభిప్రాయములు పూర్తిగా తొలగిపోవును. ప్రస్తుతము రష్యాప్రజలు కోరుచున్నది యితరదేశముల మిత్రత్వముమాత్రమే గాని యితరదేశములలో తమ భావములను ప్రచారము చేయుట కాదు.

బ్రిటనులో సంతసము

లండన్, మే 30:—

రాయిటరుకు మార్షల్ స్టాలిను వ్రాసిన లేఖ ఆదివారం పత్రికలన్నిటిలోను ప్రధానస్థానమునందు ప్రకటింపబడినది. ఈ లేఖను పురస్కరించుకొని చాలామంది రాజకీయ వ్యాఖ్యాతలు ఆంగ్లరష్యన్-అమెరికను సంబంధముల భిన్నస్థితి విషయమై అనేక వ్యాసములను గూడ వ్రాసిరి.

అబ్జర్వరుపత్రిక యిట్లు వ్రాయుచున్నది:- శాంతి నేర్పరుచుటయే రష్యా, బ్రిటను ఉభయుల ఉద్దేశ్యమై యున్నది. ఆయుధబలముల గొప్పరాజ్యములు చేరినగాని, ప్రస్తుతస్థితిగతులలో శాంతిని రక్షించుటయు, శాంతి భంగము కలుగకుండ చేయుటయు సాధ్యము కాదు. ఈ యుద్ధానంతరము ఆయుధబలముతో శాంతిని రక్షించుటకు బ్రిటను, రష్యా, అమెరికాలు కలియవలసికాళము కలదు. ఈ మూడురాజ్యములు కలిసి ప్రపంచశాంతికి యితరులనుండి భయములేకుండ చేయుట సరియైన పద్ధతి గాని, ప్రత్యేకముగా తమ తమ భద్రతకై ఒండొరులతో సంఘర్షణ పడుట సరియైనపద్ధతి కాదు. మొదటిమార్గమున్నల్ల అందరు కలిసి ప్రపంచములో అనేక శేషవ్యవహారములను నిర్వహించు నవకాశము కలుగును. రెండవదానివలన బిరోపాఖండములో అధిక్యతకై పోరాడుట సంభవించును. కనుక త్వరలో అందరు లండనులో కలిసి రాజనీతి పరిజ్ఞానముతో నిర్ణయములు గావింపవలసియున్నది.

అమెరికా అభిప్రాయము

మార్షల్ స్టాలిన్ రాయిటర్ విలేఖరికి వ్రాసినలేఖ అమెరికా పత్రికలన్నిటియందును ప్రధానస్థానములో ప్రచురింపబడెను. 'మిత్రమండలిబలము వృద్ధియగును' అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీని రద్దుచేయుట సర్వత్రా జరిగెనని ప్రకటనలు ప్రచురించెను, అని డిట్రాయిటు ఫ్రీ ప్రెసు, పెద్ద శీర్షిక పెట్టెను. స్టాలిను లేఖపై వ్యాఖ్యానము గావించుచు తమ మాస్కో విలేఖరి పంపిన 8 వేల మాటలు కల వార్తను న్యూయార్కు టైమ్సు ప్రచురించెను.

'రష్యావారు విప్లవము ప్రోత్సహించిన సంగతి నిజముగాదని స్టాలిను చెప్పుచున్నాడు' అని డిట్రాయిటు టైమ్సుపత్రిక శీర్షిక పెట్టెను. ఈ లేఖకు ఇండియానాపోలిస్, సాన్‌ఫ్రాన్సిస్కో, ఫిలడల్ఫియా కాన్సాస్ నగరము చికాగో పత్రికలన్నియు చాలా ప్రాముఖ్యమొసంగెను.

చిలీ అధికారులు అభిప్రాయమును తెలుపలేదు

సాంటియాగో (చిలీ)

స్టాలిను లేఖ అత్యంత ప్రాముఖ్యము వహించు పత్రమనియు, అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ రద్దుచేయు విషయమై యింకను యేమైన అనుమానములున్నచో అవి తొలగుననియు, రష్యా వెలువలనున్న కమ్యూనిస్టుపార్టీ వ్యవహారములలో స్టాలిను జోక్యముకలిగించుకొనవనుట కిది గారంటీ యనియు వామపక్షమునకు చెందిన రాజకీయ బృందములవా రనుచున్నారు. వారాంతమగుటచేత అధికారులు అభిప్రాయము తెలుపలేదు. కాని అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీని రద్దుచేసిన సమయమున అధికారులు మౌనమువహించి యుండుటచేత యిప్పుడు గూడ వారెట్టి అభిప్రాయములు తెలుపరని తెలపవచ్చును.

(4 వ పేజి చూడుము)

జిన్నా వైఖరి శోచనీయము

నాయకుల సభ అవసర మని సి. ఆర్. సూచన

మద్రాసు, మే 30:—

మాజీ మద్రాసుప్రధాని శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

తనకు చేరిన ఉత్తరమునకు ప్రత్యుత్తర మొసంగ జిన్నాగారు ప్రయత్నించిరి. అట్లుగాక భారతదేశమునందలి అన్ని పార్టీల వారును కలిసి ఒడంబడిక (నేషనల్ పాక్టు) ను చేసికొనుటకు ప్రభుత్వమువారు కల్పించిన ప్రతిబంధకములను తొలగించుట కేమిచేయవలెనో విచారించుటకు గాను చెరసాలల వెలుపలనున్న నాయకులసభ నొకదానిని సమావేశపరుపవలెనను కోరికలో జిన్నాగారు గూడ చేరియుండి ముస్లింలీగుప్రతిష్ఠ హెచ్చుటమాత్రమే గాక, ముస్లింలీగు ఆశయములు త్వరలో నెరవేరుటకు గూడ అవకాశము కలిగెడిది. ఆ సభలో తాను చేయదలచిన ఆరోపణలను, చేయదలచిన సూచనలను చేసియుండవచ్చును. అప్పటికిని, తాను అవలంబింపదలచిన మార్గమవలంబించుటకు వారికి స్వాతంత్ర్యముండెడిది.

నాయకుల సమావేశ మవసరము

ఇట్టి నేషనల్ పార్టు నందలి మరతులను అందరు కలిసి ఏగతికాలమున నిర్ణయించుకొనవలసియున్నది. ప్రకటనలు చేయుటవలన ఈ మరతులు నిర్ణయము కాజాలవు. ఒక పక్షమువారు చేయు ప్రకటనలు రెండవపక్షమువారిని బంధింపవు. మూడవపార్టీని ఒత్తిడి చేయజాలవు. ఇట్టి ప్రకటనలవలన, ప్రకటన చేయు పార్టీ రెండవ పక్ష మంగీకరింపని స్థితికి కట్టుబడియుండుట మాత్రము తటస్థించును. స్వంతవ్యవహారములో ఒకరు చేయు సూచనను మరియొకరు నిరాకరించుచో, వ్యవహారము రద్దగును. నిరాకరింపబడిన సూచన కెవ్వరూ కట్టుబడియుండవలసిన అవసర మండదు. జాతీయవ్యవహారములలో నిట్లు గాదు. ఈ కారణముచేత నాయకులు స్వయంగా సమావేశము కావలసిన అవశ్యకత యేర్పడుచున్నది. ఇట్టి సమావేశమును గాంధిగారు కోరిరి. కాని, ఒడంబడికకు తోడ్పడెద మనియు, గొప్పపార్టీల కన్నిటికి అంగీకారమగు పద్ధతిని అమలుచేసెదమనియు అనేకసార్లు గావించిన వాగ్దానమును చెల్లించుటకు మరెట్టి మార్గమును సూచింపకుండ, ప్రభుత్వమువా రిట్టి సమావేశమునకు అడ్డుతగుల జూచుచున్నారు.

జిన్నా వైఖరి శోచనీయము

దేశక్షేమమునకు చాల అనర్థదాయకము మాత్రమేగాక, లీగుఆశయమునకును, ప్రతిష్ఠకును విఘాతము కలిగించు వైఖరిని జిన్నాగారవలంబించుట శోచనీయము. ఐనను నేను సూచించినమార్గము మన సమష్టి ఆశయములను, వ్యష్టి ఆశయములను సఫలపరుచుటకు బలత్తరమైన సాధనమని నేను తలచినట్లే జిన్నాగారుగూడ తలచుచో ఆయన చెప్పినది నేను సూచించిన మార్గమునకు ప్రతిబంధకముగా నుండ నవసరము లేదు. ఆయన బహిరంగముగా ప్రకటన చేసినమీదట నేను గూడ బహిరంగముగా ఆయనకి విజ్ఞాపనము గావించుటకంటె అన్యమార్గము లేకపోయినందుకు విచారించుచున్నాను.

అరెస్టు చేయనిచో సమావేశము జరిగియుండెడిది

గాంధిగారు జిన్నాను కలిసికొనవలెనని గత సంవత్సరము ఆగస్టు ప్రారంభమున నేను చాల ఆత్రపడుచుంటిని. ఎన్ని ఆటంకములుండినను, ఆగస్టు 8వ తేదీన ప్రభుత్వమువారు హఠాత్తుగా గాంధిగారిని అరెస్టు చేయనిచో ఉభయులకు సమావేశము జరిగియుండెడిది. గత లీగు సమావేశములో జిన్నాగారు గావించిన ఉపన్యాసమునందు సుహృద్భావమును వెల్లడించు సూచనయుండెను. ఈ సూచనను హర్షధ్వానములతో సభాసదులు కొనియాడుట సమంజసము, సహజమునైయున్నది. తమ సోదరులయెడల సుహృద్భావమును వెల్లడించు సూచనకు వ్యతిరేకింపరు? దీనిని చెరసాలలో గాంధిగారు చదివినప్పుడు, తన్ను కలిసికొనవలెనని జిన్నాను ఆహ్వానించు లేఖను వ్రాయవలెనను ఉద్దేశ్యము ఆయనకు వెంటనే కలిగెను. ఈలేఖను పంప నిరాకరించుచు ప్రకటనగావించుటకు పూర్వము చాలాకాలమువరకు నదిరాష్ట్రీయ కేంద్రప్రభుత్వములవారివద్దనుండి యుండవలెను.

ఉపవాస సమయమున నేను గాంధిగారిని చూచి, జిన్నాతో ఒడంబడికకు వచ్చువిషయమై సంభాషణలు జరిపితిని. గాంధిగారికిని, జిన్నాగారికిని సమావేశము జరుగుచో భారతదేశమునకును ముస్లిమ్‌లీగునకును చాలా లాభదాయకమగు ఫలితములు కలుగునని నమ్ముచున్నాను. ఇట్టి సమావేశము జరుగునట్లు చేయుటకు మనము చేయదగిన ప్రయత్నము లన్నియు చేయవలెను. ఇట్లు చేయనిచో మనధర్మమునకు తప్పినవార మగుదుము.

యూరోపువై దండయాత్ర

ఆక్సిసు దేశముల భయము

లండను, మే 30:—

"యూరోపుపై దండయాత్ర వెంటనే ప్రారంభమగునట్లున్నది." అని శత్రువుల రేడియో చెప్పెను. మధ్యధరాసముద్ర తూర్పుభాగంలోని సైప్రసుదీవిలో బ్రిటిషువారు విమానములను మిక్కుటముగా చేర్చిపెట్టిరి. బ్రిటిషు ప్రధాని చర్చిలు అచ్చటికి పోయి వచ్చినప్పటినుంచి అచ్చటినుండి తమ కుపద్రవ మేర్పడవచ్చునని జర్మనీ ఇటలీలకు భయము పుట్టినది. యూరోపు అన్నియు భాగములు బాల్కనులపై దండెత్తుటకు సైప్రసులోనున్న బ్రిటిషు విమానతండము లెంతయు ఉపకరించును.

త్వరలో క్రీటుకు విముక్తి

క్రీటు యుద్ధస్మారకదినమును నేను, లండనులోనున్న గ్రీకుప్రభుత్వ మంత్రి త్వరలో క్రీటుకు మిత్రసేనలవల్ల విముక్తికలుగునని చెప్పెను. క్రీటు ఆక్రమణానంతరము గ్రీసుపై మిత్రమండలి దండెత్తవచ్చును.

ఇటాలియనుల భయము

ట్యూనీషియా ఇటలీల మధ్యనున్న పాంటిలేరియాలో మిత్రసేనలు మొదట అడుగుపెట్టునని ఇటాలియను లనుకొనుచున్నారు. సిసిలీ మిత్రవశమైనచో ఇటలీ లేవులలోని సాంకాదళమును నాశనముచేయుట సులభమైనపని.

ఫ్రాన్సులోని శత్రుసేనకు కూడ అపాయం

సార్డీనియా కార్సికాలలో అడుగుపెట్టినచో మిత్రసేన లన్నటినుండి ఫ్రాన్సుదక్షిణ భాగముపై దాడిచేయవచ్చును.

ఇటలీకి జర్మనీసహాయ మనుమానము

ఇటలీస్థితి సహాయకరముగా నున్నదని సాను భూతి తెలుపుచు జర్మనీపత్రికలు వ్రాయుచున్నవి. హిట్లరు ఇట్లు వ్రాయవలెనని ఆజ్ఞాపించెను. సానుభూతి తప్ప జర్మనీదగ్గరనుండి ఇటలీ ఆశింపదగిన సహాయ మేమియు కనుపింపదు. ఇటలీని ఇటాలియనులే రక్షించుకొందురని యు ఆక్సిసుదేశము లన్నిటికొరకు కాకఅవ్వగా ఇటలీకొరకే ఇటాలియనులు పోరవలసియుండునని యు ముస్సోలినీ ఇటీవల ప్రజలకు తెలియజేసెను.

ముస్సోలినీ క్రొత్త మంత్రివర్గము

యుద్ధము సాగించు నిమిత్తం, ముస్సోలినీ క్రొత్త మంత్రివర్గమును ఏర్పరచెను.

ఇటలీలో ముస్సోలినీ ఫాసిస్టు పార్టీ పట్ల వ్యతిరేకభావ మున్నదని ఆ వ్యతిరేకభావము గలవారిని కూడదీసికొని నడపగల సమర్థుడు వాడుకున్నట్లేదు.

అలెగ్జాండ్రియాలోని ఫ్రెంచి నౌకాదళం

మిత్రమండలిని చేరింది

లండను, మే 31:—

అలెగ్జాండ్రియా యందున్న ఫ్రెంచి యుద్ధనౌకలు తుదకు ఆంగ్లో-అమెరికను ఒత్తిడికి లొంగిపోయినవని విచి ప్రభుత్వము వల్లడించినట్లు అక్షరాజ్యాల అధికారులు ప్రకటించుచున్నారు. వీనిలో ఒక పెద్ద యుద్ధనౌక (22000 టన్నులు) నాల్గు క్రూయిజర్లు (10000 టన్నులు) మూడు డిస్ట్రాయర్లు, ఒక జలాంతర్గామి కలవు. ఇవన్నియు గూడ 1941 లో కొంతకాలము నిర్బంధించి యుంచబడెను.

జిన్నింగు ఫ్యాక్టరీ అద్దె వేలం

గుంటూరుజిల్లా కొనుకొండ గ్రామములో ఉన్న శ్రీరామమూర్తి జిన్నింగ్ ఫ్యాక్టరీ అద్దెకు యిచ్చుటకు పదరు ఫ్యాక్టరీ ఆవరణలో జూన్ 10 తేదిని సాయంకాలము 4 గంటలకు బహిరంగముగా మాచే వేలము వేయబడును. కావలసినవారు వచ్చి పదరు ఫ్యాక్టరీని చూడవచ్చును. ఇతరవిషయములు తెలిసికొనగోరువారు ఈ క్రిందివారికి వ్రాసి తెలిసికొనవచ్చును.

పాల్వాది హనుమయ్య,
శేగు వెంకటరత్నం,
మేనేజర్లు.

వేలం నోటీసు

చీపురుపల్లి తాణా కొత్తకుంకాం, బాతువ, గడిముడి రాం, గంగం దొరపాలెం గ్రామములలోని సుమారు య 300 లు మెట్టు బంజరులలోని సాను హక్కు 6-6-43 తేదిని నజరానాకు చీపురుపల్లి మకాంలో వేలం వేయబడును. విజయనగరం తాణా చింతపల్లి గ్రామంలో సుమారు య 154 లు మెట్టు బంజరు య 150 లు సరుగుడు తోటకు పనికివచ్చే యిసక దిబ్బలున్ను 17-6-43 తేదిని విజయనగరం కోటలో నజరానాకు వేలం వేయబడును. కావలయు భోగటాకు తాణా అమీన్లకు గాని, యెస్టేటు కలక్టరు వారికిగాని వ్రాయవలెను.

(సం.) కె. ఎన్. అనంతరామన్,
యెస్టేటుకలెక్టరు, విజయనగరం.

EDUCATIONAL

Raja Lakhamgauda Law College, Belgaum.

REOPENS ON 30TH JUNE, 1943. The College is affiliated to the Bombay University and admits students for the LL. B. examinations under the New Course. Students that have passed the Intermediate Arts, Science or Commerce examinations of the Bombay University or equivalent examinations of other Universities are admitted to the 1st LL. B. class. The LL. B. course extends over 2 years only.

Eminent lawyers on the staff, well-equipped Library, Healthy surroundings, personal attention, decent hostel arrangements, tutorial guidance, separate messing arrangements for South Indian students and a peaceful and congenial atmosphere are some of the unique features of this College. Food charges moderate.

Applications for admission to the College and Hostels received from 5th June.

45, Thalakwadi, Belgaum. | G. H. KELKAR, *Principal.*

The Bombay Mutual Life Assurance Society, Limited.

(Incorporated in India.)

Head Office:
BOMBAY MUTUAL BUILDING, FORT, BOMBAY.

Notice is hereby given that the Ordinary General Meeting of the Members of the Bombay Mutual Life Assurance Society Ltd., will be held at the Registered Office of the Society, Bombay Mutual Building, Bombay, on Saturday the 26th day of June 1943 at 2 P. M. (S. T.) for transacting the following business:—

1. To receive and adopt the Report of the Directors and the Audited Revenue Account and the Balance Sheet for the year ending 31st December 1942.
2. To elect two Directors in place of Mr. A. H. Wadia and Mr. S. A. Brelvi, who retire by rotation and being eligible offer themselves for re-election.
3. To appoint Auditors for the current year and to fix their remuneration.
4. To confirm the donation of Rs. 1000/- granted to the Midnapore Cyclone Relief Fund by the Board on behalf of the Society.
5. To sanction payment of bonus to the staff for the year ending 31st December 1942.

By Order of the Board,
H. H. MISTRY,
Secretary

Bombay, 15th May 1943.

N. B:—A copy of the Annual Report & Accounts will be sent on application.

గంటలపంచాంగం

స్వభాను సం॥ వైశాఖ బ॥ చతుర్థశి
1943 సం॥ జూన్ 1 మంగళవారం

మి॥ నక్షత్రం రా 3-39 భర ఉ 11-31 వర్జ్యం రా 11-59 ల 1-39 కు.

బ॥ అమావాస్య జూన్ 2 బుధవారం

బి॥ ఆ తె 4-6 కృత్తి ఉ 12-32 వర్జ్యం తె 5-19 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ వైశాఖ బ॥ త్రయోదశి
సోమవారము

జపానుకు పెద్ద దెబ్బ

అట్టూదీవి గూడ యెట్టకేలకు పూర్తిగ అమెరికనుసేనల వశమైనది. ఆ దీవియందు గల జపానుసేనయంతయు హత మార్చబడినదనియు, అక్కడ చెదరుబాదరుగ దాగియుండి, ఆదమరుపుగ నున్న అమెరికనులపై తుపాకులు ప్రేల్చువారుదప్ప సజీవముగ శత్రువు లెవ్వరును మిగుల లేదనియు అమెరికన ప్రభుత్వము ప్రకటించుచున్నది. పసిఫిక్‌రంగమున జపానున కిది పెద్ద దెబ్బ యనుటకు సందియము లేదు. అట్టూదీవి, అల్యూషియనుదీవులలో చాల చిన్నదియే గావచ్చును. కాని యుద్ధవ్యూహమునకు చాల అనుకూలమైన ప్రదేశము. అమెరికనులు కిస్కాదీవిని వదలి దాని కింకన పడమరగ నున్న అట్టూ దీవిపై కి వచ్చిపడెదరని జపానీయులు తలంచియుండరు. అందుచే తగినంతబలము నచట నుంచుకొనలేదు. కాని అమెరికను సేనాని లీదీవి నాకస్మికముగ నెదిర్చి జపాను సైనికాధికారుల నాశ్చర్యచకితుల గావించిరి. అప్పటికిని జపాను, అట్టూదీవియందలి తమ సేనలకు సహాయ మంపుకొనుటకు తగిన వ్యవధి గలదు. అయినను, జపాన అందుకు ప్రయత్నింపలేదు. అల్యూషియన్ దీవుల ప్రాంతమున అమెరికనులు నెలకొల్పుకొన గల్గిన కాకావిమానబల ప్రాబల్యమే ఇందుకు కారణమై యుండవలెను.

దీనివలన, ఇక కిస్కాదీవినిగూడ ఆక్రమించుకొని, అల్యూషియనుండి శత్రువుల పూర్తిగ వెడలగొట్టుటకు మంచి అవకాశము లభించినది. అట్టూదీవి అమెరికను స్వాధీనమునన్నచో, కిస్కాకు జపానుండి సప్లయి రాకుండ త్రోవ నడ్డగింపవచ్చును. అట్టిస్థితిలో జపాను కిస్కాయందు దెక్కువ కాలము నిలువజాలదు. కిస్కాయందు షుమారు 10 వేల శత్రుసైన్యము కేంద్రీకరింపబడియున్నటుల దెలియుచున్నది. అంతబలము నెదుర్కొనుటకంటె, కిస్కాయందలి జపానీయులకు సహాయము రాకుండ సముద్రమార్గము నడ్డగించి, ఆదీవిని ఇంచుమించు ముట్టడియు దుంచినను చాలును. ఆ విధముగ నిర్బంధింపబడు కిస్కాలోని జపానుసేనలు తుదకు లొంగిపోక తప్పదు. అవి లొంగినను లొంగకపోయినను, సముద్రమున నౌకాబాహుబల్యము లేనిది, ఆ దీవివలన జపానున కెట్టి ప్రయోజనము కుండదు. అమెరికా కూడ ఎక్కువ ప్రమాదముండదు. ఈ విధముగ అల్యూషియను దీవులనుండి అమెరికను విమానములును యుద్ధనౌకలును, ఉత్తర పసిఫిక్ సముద్రమున తమ ప్రాబల్యమును స్థిరముగ నిలుపుకొనుటయె గాక, రష్యాకు సప్లయిల నందచేయుటకు చాల దగ్గరమార్గమును గూడ నెలకొల్పుకొన వచ్చును. అట్టూ దీవినుండి జపాను రాజధాని యగు టోకియో నగరము 1850 మైళ్లకంటె ఎక్కువ దూరము లేదు. జపానుపై అమెరికా విమానదాడులలో నీదీవులు చాలవరకు ఉపయోగపడగలవు.

అట్టూ విజయమువలన, ఇంకొక విషయము గూడ వెల్లడియగుచున్నది. జపాను పసిఫిక్ సముద్రమునందన్ని రంగములయందును తానాక్రమించుకొనినదీవుల నన్నిటినిపుడు కాపాడుకొనగల స్థితియందు లేదు. ప్రస్తుతము, శత్రువులు దక్షిణ పసిఫిక్ దీవులలో తమ బలముల నిపుడు కేంద్రీకరించుచున్నారు. మిగిలిన ఆక్రమితదీవులకు తగినంత రక్షణ లేదు. అందుచే అట్టూవలెనే, వానిని మిత్రసేనలు స్వల్పకష్టముతో తిరిగి ఆక్రమించుకొనవచ్చును. ఐరోపాలో అక్షరాజ్యములు శిథిలమగువరకును పసిఫిక్ సముద్రమునందు మిత్రబలము లిట్టిపద్ధతినే అనుసరించుచు, శత్రువు దుర్బలముగ నున్న దీవుల నాక్రమించుకొని చీకాకు పరచుచుండుట తప్ప పెద్ద పోరాటముల కవకాశము లేదు. ఇదిగూడ అంత సులభముగాదను విషయము నిజమే. అందుకు అట్టూదీవియందలి భీషణ పోరాటమే నిదర్శనము. అచటి జపానుసైనికులకు, తమకు విజయాశ లేదని సంగ్రామపు నాల్గవరోజుననే తెలిసిపోయినది. అప్పటికే వారి సైనికులలో మూడింట రెండువంతులు హతులైరి. అయినను వారేమాత్రము లొంగలేదు. మరి 14 దినములు ప్రతిఘటించి, తుదకు హతశేష మగు స్వల్పసైన్యము కూడ తుదిసారి శత్రువివహములపై బడి పోరాడి, రణరంగమునమరణించినది. ఆ తుది పోరాటమున పాల్గొనుటకు అశక్తులుగ నున్న క్షతగాత్రులు—ఖైదీలుగ చిక్కుట కిష్టపడక—'హారికిరి' గావించి ప్రాణముల వదలిరి. మూర్ఖమగు నిట్టి వీరావేశపూరితులతో పోరాటమున మిత్రమండలి గూడ చాల నష్టములకు సిద్ధము గావలసియుండు నను మాట జమే. కాని కేవలము వీరావేశము అట్టూ దీవియందువలెనే తుదకు నిష్ఫలము గాక తప్పదు.

జపానుతో యుద్ధం

రష్యాకు అమెరికను సెనెటరు షరతులు

న్యూయార్కు, మే 30.—

మోనటోనానివాసి సెనెటరు బర్టన్ కే ఫిలరుగా రిట్లు ప్రకటించిరి:—

పెసిఫికు యుద్ధవిషయములో రష్యా మనవైపు వున్నదనిగాని యుద్ధానంతరం తనకు సామ్రాజ్యాభిలాష లేదనిగాని నిష్కర్షగా తెలుపుటకు రష్యా ఎట్టి ప్రకటనగాని జేసియుండలేదు. ఈరెండుఅంశములగూర్చి స్థిరమైనవాగ్దానం లభించేవరకు అమెరికా జపానుతో యుద్ధము ముఖ్యముగ సాగిస్తూ జపాను ఓడించేదాక యూరోపులో మిత్రదండయాత్రకు ఎక్కువ ప్రాధాన్యం మివ్వకుండా వర్తించుట మంచిదని సలహాయిచ్చిరి.

జర్మనీలో భూకంపం

లండను, మే 30:—

శుక్రవారం ఉదయంనుండి యీరాత్రి వరకు దక్షిణ జర్మనీలో సుమారు 50 మార్లు భూకంపం జరిగెనని జర్మను రేడియో చెప్పెను. రాబోవు వారాలలో యింకా గొన్నిమార్లు భూకంపం సంభవింపవచ్చునని యు అయితే తీవ్రముగా నుండదనియు రేడియో ప్రసారకుడు తెలిపెను.

10 రోజులలో 5 జలాంతర్గాములు మునుపు

లండను, మే 30:—

ఆర్. ఏ. ఎఫ్. కోస్తారక్షణ విమానాలు 10 రోజులలో 5 శత్రుజలాంతర్గాములు మునుంచెను. ప్రతి జలాంతర్గామి నీటిమీదికి రచ్చి శిరంగులు ప్రేలుస్తూ మన విమానాలకు పోరునొసగెను. కాని మన విమానాలు వలించక యీ ఘనకార్యమును అట్లాంటికులో యిటీవల సాధించె నని విమాన మంత్రి వర్గప్రకటన దెలుపుచున్నది.

ఫ్రాన్సు జర్మనీలపై ప్రచండ దాడులు

ఉప్పర్టాలులో శత్రులక్ష్యాలకు విశేషనష్టం

లండన్, మే 30:—

విమాన మంత్రివర్గ ప్రకటన యిట్లు దెలుపుచున్నది:—

నిన్నరాత్రి ఎక్కువసంఖ్య బ్రిటిషు బాంబరువిమానాలు జర్మనీలో ఉప్పర్టాలుపై దాడి సలిపెను. కడు తీవ్రంగా నుండెనని ముందుగా తెలిసిన సమాచారములు మూటించెను. రెండు శత్రుపోరాటవిమానాలు నాశమొనర్చబడెను. మన బాంబర్లలో 33 కన్పించలేదు.

బెల్జియంమీద పహారాకువెళ్లిన మన పోరాటవిమాన మొకటి శత్రుబాంబరును కూల్చెను.

అప్పర్టాలు ప్రాంతమంతా పరిశ్రమల ఫాక్టరీలతో నిండియున్నది.

రెన్నెసువై అత్యుగ్రమైన దాడి

అమెరికను బాంబర్లు బలమైనజట్టు శనివారం మధ్యాహ్నం మూడు పాయలుగా ఫ్రాన్సులో లక్ష్యాలపై దాడిగావించెను.

గాలిలోట విమానాలు సెంటు నాజెయిర్‌లో యుండే జలాంతర్గాముల స్థావరంమీదను రెన్నెస్‌లో సైనిక లక్ష్యాలమీదను ఉగ్రముగా దెబ్బతీసెను.

లిబరేటరు విమానాలు లా పాలిస్‌లో జలాంతర్గాముల స్థావరమును బాంబుచేసెను. వాతావరణం అనుకూలముగా నుండినందున బాంబులు లక్ష్యాలమీద క్రేలుట కొనవచ్చెను. రెన్నెస్, సెంటునాజెయిర్ పట్టణాలపై దాడివెళ్లిన అమెరికను విమానాలకు శత్రువిమానాలు విశేషముగా ప్రతిఘటన నొసగెను. అనేక శత్రువిమానాలు నాశమయ్యెను. ఈ దాడులకు వెళ్లిన అమెరికన విమానాలకు ఆర్. ఏ. యఫ్. విమానాలు కూడా తోడుగానుండెను. లాపాలిస్ వెళ్లిన లిబరేటరు విమానాలకు పోరాట విమానాలు సహాయమునకు వెళ్లలేదు. ఈ చర్యలకు వెళ్లిన విమానాలలో 13 విమానాలు కన్పించలేదు.

సెంటు నాజెయిర్‌లో మన విమానాలపై విశేషముగా విమానఘ్న శతఘ్నులు ప్రేల్చబడెను. రెన్నెస్‌లో మన విమానాలు రైల్వేయార్డులపై బాగా దెబ్బతీసెను.

రెన్నెస్‌పై ఆర్. ఏ. యఫ్. దాడులల్ల విశేషనష్టంకలిగెనని బ్రిటిషు రేడియో దలిపెను.

ఉప్పర్టాల్ దాడి వివరాలు

రూరులోయ అగ్రమునగల జర్మను నగరమైన ఉప్పర్టాల్‌పై ఆర్. ఏ. యఫ్. విమానాలు జరిపిన బ్రహ్మాండమైన దాడిలో 1500 టన్నులకుపైగా బాంబులు వర్షింపబడెను. దాడులమూలమున చెలరేగిన మంటలు 1,50,000 అడుగుల ఎత్తుకు లేచెను. నిన్నరాత్రి బ్రిటిషు విమానాలను ప్రతిఘటించుటకు జర్మనులు సర్వప్రయత్నములు చేసిరి. ఉప్పర్టాలులో శత్రు ప్రతిఘటన అంతగా లేకుండెను.

మాండెవిల్లిపై దాడి

కెయన్ వద్ద మాండెవిల్లిలో గల ఉక్కుఫాక్టరీమీద యీ వారమధ్యాహ్నం బ్రిటిష్ విమానాలు దాడి సలిపెను. ఆర్. ఏ. ఎఫ్ విమానాలు నాలుగు జర్మను పోరాట విమానాలను నాశనమొనర్చెను. ఒక ఆర్. ఏ. ఎఫ్. పోరాట విమానం కన్పించలేదు.

ఇటాలియను దీవులపై దాడి

లండన్, మే 30:—

మధ్యరకం బాంబర్లు పోరాటబాంబరు విమానాలు నిన్న ఇటాలియను దీవులగు సార్డీనియా పెంటెల్లారియాలపై ఎటి శత్రు ప్రతిఘటన లేకుండా తీవ్రముగా దాడి జరిపెను. అనేకరకాల విమానాలు కడు ఉగ్రముగా పెంటెల్లారియాపై దెబ్బతీసెను. తత్ఫలితముగా డాకుదీవియాలో పెద్ద మంటలు ప్రేలుట్లు సంభవించెను. శత్రువిమానాలు విమానాశ్రయాలు కూడా బాంబు చేయబడెను.

సార్డీనియా నైరుతిభాగమునగల పోర్టోపాంటో డిరమనోలో రేవుస్థలము మందుగోతులు బాంబు చేయబడెను. బాంబులు భవనాలకు యుద్ధసామగ్రి గల గిడ్డంగులకు తగిలెను. అచట పెద్దమంటలు ప్రేలుట్లు సంభవించెను.

ఒక రైల్వేకు కూడా బాంబు దెబ్బ తగిలెను.

గురువారంరాత్రి ట్యూనీషియా కోస్తా సమీపింప వచ్చిన రెండు జంకరు సెం 88 విమానాలు సముద్రంలో కూల్చబడెను. శుక్రవారంనాడు లెగ్‌హారన్‌పై జరిగిన విమానదాడిలో నాలుగు శత్రువిమానములకు బాంబుదెబ్బలు తగిలినట్లును రేవుస్థలమునకు యెక్కువ నష్టమేర్పడినట్లును మన బైమానికులు తీసిన ఛాయాచిత్రాలవల్ల తెలుస్తున్నది. రైల్వేమార్గాలకు బండ్లికుకూడా అనేక దెబ్బలు తగిలెను.

కైరోనుండి శనివారం వెలువడిన మధ్యప్రాచ్యప్రకటన యిట్లు దెలిపెను.

నిన్న ఏజియను సముద్రంపై మన విమానాలు గస్తీదాడులు సలిపినపుడు ఒక శత్రు జంకరు విమానం నాశనమొనర్చబడెను. ఒక చిన్న నావకు ఫిరంగి దెబ్బతగిలి నిప్పంటుకొనెను. నావికులు ఆనావను వదలివేసిరి. మన విమానాలన్ని భద్రముగా తిరిగివచ్చెను.

మాల్టాలో శత్రుదాడుల హెచ్చరికలు

జలెట్టా, మే 30:—

మాల్టాలో నిన్న రెండుమార్లు శత్రువిమాన దాడుల హెచ్చరికలు జరిగెను. సేదుదయమున జరిగిన ఒక హెచ్చరికలో 18 శత్రువిమానాలు ద్వీపం సమీపించెను. కాని కోస్తా దాటలేదు.

రష్యాయుద్ధం:

ఎక్కువగా విమాన పోరాటములు

లెనిన్గ్రాడువై జర్మను విమానములు

మాస్కో, మే 30:—

రష్యాలో వివిధ రంగములలోను రోజుకు సుమారు సలభై ఏడైదార్లు విమాన పోరాటములు జరుగుచున్నవి. విమాన బలాధిక్యతను స్థాపించుకొని సోవియటు విమాన దళమును అణచివేయుటకు జర్మను విమాన దళము పాటుపడుచున్నది. కాని అట్టి ఫలితము కలుగుట లేదు.

ఆకాశము నిర్మలముగా నుండుటవల్ల జర్మనువిమాన సమూహములు యూక్రేనులో దానెట్జునదీ ప్రదేశము పైకి వచ్చెను కాని సోవియటు విమానము లెదురుతిరుగగా తట్టుకొనలేక తోకముడతపెట్టెను. ఆ తొండరలో కొన్ని బాంబులను జర్మను పైనికులుండు కందకములమీదనే పడవేసెను.

లెనిన్గ్రాడురంగమున లెనిన్గ్రాడు నగరములో ఇప్పుడు 24 గంటలును పగలే. చీకటి యనునదిలేదు. కనుక ఈ నగరముపైన జర్మను విమానదాడులెక్కువైనవి. లేదనుగుణముగా జర్మను విమాన నష్టమును ఇక్కడ హెచ్చినది జర్మనుల విమానములు బాంబులు వేయు సమయము చూచి వారి పెద్ద బారు ఫిరంగులు గుండ్లు ప్రయోగించుచున్నవి. కాని ఇటువంటి తంత్రములవల్ల లెనిన్గ్రాడు వాసులు భీతినొందుదురనుట కల్ల.

యూక్రేను రంగం

నిన్న నేలమీద పోరాటముంత ఎక్కువగా లేకుండెను.

యూక్రేను రంగమున లిసిచాన్స్కప్రదేశమున ఇరువాసులవారును తెగపడిరి కాని పెద్దయుద్ధము జరుగలేదు. జర్మనుల కందకములను కొన్నిటిని రష్యనులు పట్టుకొనిరి. జర్మనులు తిరుగుదాడి సాగించిరి కాని ప్రయోజనము పొందలేదు. 400 మంది బలియైరి.

చురుయేవున కుత్తరమున శత్రురక్షణ నిర్మాణముల నిరువదింటిని రష్యను ఫిరంగులు నేలమట్టముచేసెను.

యూక్రేనుకు కొంచె ముత్తరమున సెవెస్కులో జర్మనుల యుద్ధసామగ్రిని ఎక్కించుకొన్న 12 గూడ్సుబళ్లు నాశనమైనవి.

లెనిన్గ్రాడు రంగం

లెనిన్గ్రాడు రంగమున వాల్డాయు ప్రదేశమున మందుగుండుసామగ్రి నిలువలను మందుగుండు సామగ్రితో నిండియున్న గూడ్సుబళ్లను రష్యను గొరిల్లా దళముల గుండ్లదెబ్బలకు ప్రేలిపోయెను.

ఉత్తర రంగం

రష్యా ఉత్తర అగ్రమున కరేలియాలో సోవియటు సేనలు ఫిన్లాండు సేనలపై ఉద్ధతి మాపుచున్నవని ఫిన్లాండు సైనికాధికారవర్గము ప్రకటన వెలువరచెను.

కాకసస రంగం

కాకససులో క్యూబాన్ ప్రదేశమున నవరాసిస్కుకు ఈశాన్యమున మామూలుగా కొలదిపాటి యుద్ధము జరిగినది. విశేషము లేవియులేవు.

జర్మనుస్థావరములపై విమానదాడి

నిన్నగోమెలు రైల్వేజంక్షనుమీదను, కారాచేవ్ రైలుస్టేషనుమీదను పరిసరముల మీదను ఆయుధదిపోలమీదను సోవియటు విమానములు బాంబులువేసి, ఒకటితప్ప మిగతవన్నియు సురక్షితముగా తిరిగివచ్చినట్లు రష్యనురేడియో వెల్లడిచేసినది. కారాచేవు స్టేషనులో చాలాలైన్లు తగులబడినవి.

నిన్న వైటెస్కు రైల్వేజంక్షను గూడ సోవియటు బైమానికులచేత ఈ రీతిగానే దెబ్బతిన్నది.

జర్మను విమాన నష్టం

29 వ తేదీతో ఆఖరైనవారంలో 456 శత్రు విమానములను 117 రష్యను విమానములను భూపతితమయ్యెను.

రీగా సముద్రంలో ఒకశత్రువిమానము కెట్టెను.

చైనా అధ్యక్షుని అస్వస్థత

చుంకింగ్, మే 30:—

చైనా అధ్యక్షుడు లిన్ సెన్ గారు మే 12 వ తేదీని విదేశీయ అతిథులను సత్కరించుచున్న సమయమున పార్శ్వపువాయువు వచ్చెను. అప్పటినుండి వారు చికిత్స పొందుచున్నారని జాతీయప్రభుత్వ ప్రధాన కార్యాలయ ప్రకటన యీ దినం దెలిపెను.

చిటగాంగుపై శత్రువిమానములు

బ్రిటిషు విమానములు వాటిని తరిమివేసెను

న్యూఢిల్లీ, మే 30:—

మిత్రమండలి ప్రకటన:— "బెంగాలు ఆగ్నేయభాగమున చిటగాంగు విమానాశ్రయముమీద 15 జపాను బాంబరు విమానములు 20 పైటరు విమానములసహాయముతో వచ్చి 29 వ తేది ఉదయము దాడి సాగించెను. కాని అది ఫలప్రదముకాలేదు. విమానాశ్రయమువరకు రాకముందే మధ్యత్రోవలోనే బ్రిటిషువిమానములు వాటికి అడ్డు తగిలెను. తత్ఫలితంగా చెలరేగిన పోరాటములలో ఒక బాంబరువిమానము మూడుపైటరు విమానములు శత్రువుకు పూర్తిగానష్టమయ్యెను. మరి ఒక శత్రుబాంబరు మరి మూడు శత్రుపైటర్లు కూడ వాటితోపాటు కూలియుండును. ఇదికాక వారి బాంబరువిమాన మొకటియు రెండు పైటర్లును బాగా దెబ్బతిన్నవి.

బ్రిటిషునష్ట మక్కల్పం

బ్రిటిషువిమానములలో ఒక్క దానికైనను దెబ్బ తగులలేదు. ఒక్క బ్రిటిషు సైనికుడు మాత్రము గాయపడెను గాని ఆ గాయము మోపైనదికాదు.

విమానాశ్రయమునకు నష్టము కలుగలేదు

జపాను వైమానికులు వేసిన బాంబులవల్ల విమానాశ్రయమునకు నష్టము కలుగలేదు. కాని అక్కడ కొలదిమందికి గాయములయ్యెను.

వరుసగా రెండుశనివారములు (మే 22 మే 29) చిటగాంగుపైకి శత్రువువిమానములు పంపెను కాని రెండుసార్లునుకూడ బ్రిటిషు విమానములు సర్వసంసిద్ధముగా నుండెను గాంచెమైనను ఏమరుపాటున నుండలేదు రెండుసార్లుకలసి మొత్తం 70 శత్రువిమానములు వచ్చెను. వీటిలో 11కూలినవి, మరి అనేకబహుశః కూలియుండును. పదకొండు ప్రేలుపడెను. ఈ ఘనకార్యమొనరించిన బ్రిటిషు విమానములలో రెండు మాత్రమే నష్టమయ్యెను. వాటిని నడుపుచుండిన వైమానికులు తప్పించుకొని సురక్షితముగా బయటపడిరి

బ్రిటిషు వైమానికులకు సమకూరిన ఈ విజయము గొప్పగా చెప్పుకోదగ్గది.

బర్మావై బ్రిటిషువిమానదాడులు

బర్మాలో తాజీకి దక్షిణమున రైలుబళ్ల మీదను మెయిక్టిలా విమానాశ్రయములో రెండు జపాను విమానములమీదను, హూకాంగు లోయలో జపానువారి స్థావరముమీదను, సంప్రాబాంలో సప్లయి నిలువల మీదను మిత్రవిమానములు బాంబులుజల్లి వచ్చెను. కామాయింగులో భవనములకు నిప్పంటుకొని జ్వాలలు చాలాఎత్తునకు లేచెను.

న్యూఢిల్లీ, మే 31:—

మే 30 వ తేది కామాయింగు సక్ ప్రాబాములమీద అమెరికను విమానములు బాంబులు వేసెను. పైరోపగా నద్దచాలా మంటలు ఉత్పన్నమైనవి.

అడ్మిరలు స్టాండ్లే రాజీనామా నొసగునా?

న్యూయార్కు, మే 30:—

సోవియటు యూనియనుకు అమెరికను రాయబారిగా నున్న అడ్మిరలు స్టాండ్లే గారు తన పదవికి రాజీనామా నివ్వదలస్తునట్లు రూజువెల్టు అధ్యక్షునికి తెలిపారని న్యూయార్కుటైమ్సు వాషింగ్టన్ విలేఖరి దెలుపుచున్నారు.

స్టాండ్లేగారు మాస్కోలో అమెరికను రాయబారపదవికి రాజీనామానిచ్చు అభిప్రాయంతో నున్నసంగతి తనకేమీ తెలియదని కార్యదర్శి కార్డెల్ హుల్ గారు చెప్పిరి.

ద. ఆఫ్రికా భారతస్త్రీలకు ఉద్బోధ

మారిట్సుబర్గు, మే 30:—

దక్షిణాఫ్రికాలో మారిట్సుబర్గులో ఈవారాళ భారతస్త్రీలసభ జరిగింది. ఆ పట్టణంలో యూరోపియనులు కాని జాతుల నీగ్రోలు భారతీయులు మొదలైనవారితోసంయేర్పరచబడిన వక వైద్యశాలలో మాత్రమే పనిచేస్తున్న ఆమె ఆ సభలో ఉపన్యసిస్తూ యీలాగు చెప్పింది:—

ఈ దేశంలోని ప్రజలలో ముఖ్యంగా భారతీయులలో క్షయ వ్యాధి చాలా అధికమవుతూ వున్నది. భారతీయులు, నీగ్రోలు మొదలైన జాతులకు చేరినవారికే తమ జాతివారి పద్ధతులన్నీ బాగా తెలుస్తాయి గనక యీజాతులకు చేరిన యువకులున్ను, యువతులున్ను చాలామంది వైద్యశాలలో నదివిడాక్టరులుగానూ నర్సులుగానూ పనిచేయడం చాలా అవసరం. నీగ్రో జాతికి చేరిన యువతులలో 900 మంది నర్సింగులో ఉన్నతపరీక్షలలో నెగ్గారు. వీరందరున్ను నర్సులుగా పనిచేస్తున్నారు. భారతీయ యువతులలో ఒక్కరైనా కూడ యిప్పుడీ పట్టణంలో నర్సులుగా పనిచెయ్యడంలేదు. (రాయిటరు)

ఇంగ్లాండుపై శత్రువిమానాలదాడి

లండనులో కొద్దినేపు హెచ్చరిక

లండన్, మే 30:—

జర్మను బాంబరు విమానాలు క్రిందుగా ఎగురుతూ యీ వారాళ మధ్యాహ్నం ఇంగ్లాండు నైరుతి కోస్తాపట్టణంపై బాంబులు పడవేసెను. ఈ దాడి కొన్ని నిమిషములసేపే జరిగెను. ఇటీవల కొన్ని మాసాలుగా యీ పట్టణంమీద జరిగిన యీ దాడి మొదటిది.

నిన్నరాత్రి ఇంగ్లాండు ఆగ్నేయమున ఈస్టు ఆంగ్లియాకోస్తా జిల్లాలలో కొద్దిగా శత్రువిమాన సంచలనం యుండెను. శత్రువిమానాలు బాంబులు వేయలేదు. ఒక శత్రువిమానం కూల్చబడెను.

మరొకదాడిలో కొంతనష్టం

ఆదివారం సాయంత్రం ఒక ఈస్టు ఆంగ్లియాకోస్తా జిల్లాలో సుమారు 12 జర్మను విమానాలు బాంబులు పడవేసెను. కొంత ఆస్తినష్టం ప్రాణనష్టము కలిగెను.

ఇంగ్లండు నైరుతికోస్తా పట్టణమున ఒక క్రైస్తవాలయంపై యీవారాళ మధ్యాహ్నం జర్మను విమానాలు దాడి గావించినపుడు 21 బిడ్డల శవాలు క్రైస్తవాలయం నుండి బయట తీయబడెను. మూడు పెద్దహోటళ్లు అనేక చిన్నయిండ్లు బాంబులు తగిలి నష్టమయ్యెను. ఒకబాంబు కొన్ని దుకాణాలను పాడుచేసెను.

లండనులో హెచ్చరిక

ఆదివారం ఉదయమున లండనులో విమానదాడి హెచ్చరిక మ్రోగెను. కొంతసేపు తర్వాత భేదనాదం వినవచ్చెను.

10 జర్మను పోరాటవిమానాల నష్టం

ఆర్. ఏ. ఎఫ్. పోరాట విమాన ఘ్న శతఘ్నులు కలిసి శనివారం అర్ధరాత్రి నుండి దాదాపు 14 గంటలలో 10 జర్మను పోరాటవిమానాలను నాశమొనర్చెను.

ఇంగ్లాండు నైరుతిలో ఒక పట్టణం పై ఈవారాళజరిగిన దాడిలో 4 శత్రువిమానాలు కూల్చబడెను. 2 జర్మను విమానాలు ఆగ్నేయభాగమున నష్టపరుపబడెను. మరి 4 విమానాలు ఫ్రాన్సుపై సాగిన పహారాదాడులో కూల్చబడెను. ఒక బ్రిటిషు పోరాట విమానం మాత్రం నష్టమయ్యెను.

తాల్పడేకేసు

ఫెడరలు కోర్టులో వాదం

ఢిల్లీ, మే 31:—

తాల్పడేగారిని దే. ర. చట్టం 26 వ నిబంధనక్రింద అరెస్టు చేశారు. ఈ నిబంధన చెల్లదని ఏప్రిలునెలలో ఫెడరలుకోర్టువారు తీర్పుచెప్పారు. దీనిని మళ్లీ విచారణచేయవలెనని ఫెడరలు కోర్టువారు బొంబాయి హైకోర్టువారిని కోరారు. దరిమిలాను గవర్నరుజనరలు యీ నిబంధనకు మళ్లీ అర్థతను కలిగించేందుకు ఒక కొత్త ఆర్డినెన్సును చేశాడు. ఫెడరలుకోర్టువారి ఉత్తరువుకున్ను కొత్త ఆర్డినెన్సుకున్ను సంఘర్షణం యేర్పడింది. గనుక ఫెడరలుకోర్టువారు కొత్త ఆర్డినెన్సును గురించిగూడా ఆలోచించవలెను. ఈ కేసులో తాము కడపటి తీర్పును యింకా చెప్పవట్టే నిర్ణయించవలెను. తాము ఏప్రెల్ 22 వ తేదీని చేసిన పుత్తరువుకడపటి పుత్తరువు. దరిమిలాను జరిగిన ఆర్డినెన్సు విషయంలో తాము కలుగజేసుకోము అని ఫెడరలుకోర్టువారు నిశ్చయించేయెడల ప్రీ కౌన్సిలుకు అపీలు చేసేందుకు అనుమతి నియ్యవలెను. అని మిత్రగారు విన్నవించారు.

ఫెడరలుకోర్టు న్యాయమూర్తులు యీవారాళ మధ్యాహ్నం 2 గంటలకు తమ నిర్ణయమును తెలుపుతారు.

కాశ్మీరుస్టేటు అసెంబ్లీ అధ్యక్షపదవి

శ్రీనగరు, మే 30:—

కాశ్మీరు సంస్థానం స్టేటు అసెంబ్లీకి అధ్యక్షుడుగా వున్న రాయిబహదరు సుండికృష్ణలాలు కిచలూగారు ఆ పదవికి రాజీనామా నిచ్చినందున కాశ్మీరు హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగావున్న రాయిబహదరు గంగానాథుగారిని 1943 ఆగస్టునెల మొదటితేదినుంచి స్టేటు అసెంబ్లీకి అధ్యక్షునిగా మహారాజుగారు నియమించారు. న్యాయమూర్తి గంగానాథుగారు ప్రధాన న్యాయమూర్తిగాను స్టేటు అసెంబ్లీ అధ్యక్షుడుగాను కూడా పనిచేస్తూవుంటారు.

బొంబాయి మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.

(ఇండియాలో స్థాపితము)

హెడ్ ఆఫీసు:

బొంబాయి మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, యీ దినము కార్యక్రమము జరుపుటకుగాను బొంబాయి మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్ మెంబర్లయొక్క సాధారణ జనరల్ మీటింగు 1943 సం॥ జూన్ 26 వ తేదీ శనివారం మధ్యాహ్నం గం 2 లకు (స్టాండర్డు టైము), బొంబాయిలో బొంబాయి మ్యూచుయల్ బిల్డింగునందలి సొసైటీ రిజిష్టర్డు ఆఫీసులో జరుగును.

1. 1942 సం॥ డిసెంబరు 31 వ తేదీతో అంతమొందు సంవత్సరమునకు డైరెక్టర్ల రిపోర్టు, ఆడిట్ చేయబడిన రివిన్యూఅకౌంటు, బ్యాలెన్సుషీటును చదివి ఆమోదించుట.
2. వరసవారీగా రిటైరు కావలసిన ఎ. హెచ్. వాడియా, ఎస్. ఎ. త్రెవ్వీగార్ల స్థానాలలో, యిద్దరు డైరెక్టర్లను యెన్నుకొనుట. వారు తిరిగి యెన్నుకొనబడుటకు అర్హులైనందువలన, మరల అభ్యర్థులుగా నిలబడుచున్నారు.
3. ఈ సంవత్సరానికి ఆడిటర్లను నియమించి వారి కివ్వవలసిన వారితోషికమును నిర్ణయించుట.
4. సొసైటీతరపున, బోర్డువారు, మిన్నపూరు సైక్లోన్ రిలీఫ్‌నిధికి మంజూరు చేసిన రూ 1000/- చందాను ధృవపరచుట.
5. 1942 సం॥ డిసెంబరు 31 వ తేదీతో అంకమగు సంవత్సరానికి, శిబ్బందికి బోనస్ శాంక్షను చేయుట.

బోర్డువారి అనుమతిని

బొంబాయి 15-5-43 } హెచ్. హెచ్. మిస్త్రీ, శెక్రెటరీ.

మరా:- కోరువారికి వార్షికనివేదిక, అకౌంట్లు కాపీ పంపబడును.

దివ్యమైన తరుణం
— గుడ్డు తునకలు —

సిల్కుమిక్సు నెం. 333:- ఇందులో సటిన్, మొరోక్కో, టిల్కీ-ప్యాస్, అంకాపా తదితరరకాలు కలవు. సరికొత్త డిజైనులు. 1½ గజాలు మొదలు 10 గజాలు. 100 పాసులు రు. 1250/- 50 పాసులు రు. 630/- 20 పా॥ రు 255/- 10 పాసులు రు. 130/-

మేలురకం మిక్సు నెం. 444:- నూటిసు, పర్టుగుడ్డలు, పాప్లిన్, స్ట్రిప్పు, చెక్కవగైరా కలవు. పొడవు 2 గజాలు మొదలు 10 గజాలు.

100 పాసులు రు. 700/- 50 పాసులు రు. 360/- 20 పా॥ రు 145/- 10 పాసులు రు. 75/-

కాటన్ మిక్సు నెం. 666:- నూటిసుగుడ్డలు, చొక్కాగుడ్డలు, లాంగ్‌క్లాతు, జాలి, నూలు బ్లాంకెట్లు కలవు. 2 గజాలు మొదలు 10 గజాలువరకు వుండును.

200 పా॥ రు. 675/- 100 పా॥ రు. 340/- 50 పా॥ రు. 175/- 20 పాసులు రు. 72/-

బ్లీడ్ మిక్సు నెం. 777 రు జన్, కాకి, పర్టింగు, లాంగ్‌క్లాతు, జాలి, నూలు బ్లాంకెట్లు కలవు. 1 మొదలు 5 గజాల పొడవు.

200 పా॥ రు. 540/- 100 పా॥ రు. 275/- లు 50 పా॥ రు 140/- 20 పా॥ రు. 58/-

మరా:—ప్రతి అర్డరుతోను నాణ్యతవంతు పొడుముగుగా పంపబడును. మీగతా మొత్తము వి. పి. పి. లేక బ్యాంకుద్వారా పంపవచ్చును. అంగీకరింపబడిన అర్డర్లు మా స్టాకులో సరకులు వున్నదీ పంపబడును. మార్కెట్టు ధరలనుబట్టి రేట్లు మారవచ్చును. రేట్లన్నియు బొంబాయి ఎఫ్. ఒ. ఆర్. కు పంపబడును.

VERMA BROTHERS, 6, G. Building, Ambewadi, Girgaon, Bombay 4.

యానాడు వేలకొలది ఈవిధముగా చెప్పుచున్నారు

నా చిన్నతనంలో అతి అపాయకరమైన బల్లవ్యాధి (లీవర్ వ్యాధి) కలిగినప్పుడు దానినుండి నన్ను కాపాడ గలిగినది భగవంతుని మాయ తప్ప మరొకటి లేదన్న బద్ధితిదాక వచ్చినది, అపమయంలో జమ్మువారి లివర్ క్యూర్, ఆమాయవలె లభించి నన్ను రక్షించినది. నేను ప్రతికాలం అదేకారణము.

పేరుగాంచిన డాక్టర్లచే శిక్షపులకు కడుపులో కలుగుబల్ల వ్యాధులకు, తత్సంబంధమగు రుగ్మతలకు 'ఉత్కృష్టమైన మందుగా' పొగడబడినది.

జమ్మువారి లివర్ క్యూర్

అన్నిచోట్ల అమ్మబడును.

జమిన్ వెంకటరమణయ్య & సన్స్,

మైలాపూరు, మద్రాసు.

వెబ్ ఆఫీసు: కుంభకోణం.

బ్రాంచీలు:- కలకత్తా, బొంబాయి, బెజవాడ, తిరుచినాపల్లి, లక్నో, విజయనగరం.

జాతీయప్రభుత్వస్థాపన

నిజాం రాష్ట్ర ఆంధ్రమహాసభవారి తీర్మానం

హైదరాబాదు (డక్కను), మే 27:— నిజాంరాష్ట్రాంధ్రమహాసభ పనియవసమావేశము జయప్రదముగ మంగళవారం రాత్రితో ముగిసినది. మహాసభకు వచ్చిన ప్రతినిధులకు ఆహ్వానసంఘమువారు భోజనము లేర్పాటుచేసినారు. లోకస్పీకరు ఏర్పాట్లు చక్కగా పనిచేసినవి.

ధర్మవరం మహాసభనాటికి మొలకెత్తిన కాంగ్రెసు తత్వాభిమానుల—కమ్యూనిస్టు తత్వాభిమానుల పక్షములు యీమహాసభలో సుసంఘటితమగు పరిణత రూపముతో పొడగట్టినవి

తీర్మానాలు

మహాసభలో 21 తీర్మానములు ప్రవేశపెట్టబడి అంగీకరింపబడినవి. హరిజనోద్ధరణ, మద్యపాన నిషేధము, ఆయుర్వేదమునకు సక్రమప్రోత్సాహము, భాషేతర ప్రజల కష్టాలు, మున్నగువాటి విషయమై తీర్మానములు చేయబడినవి. బట్టలకరువు పోగొట్టుకొనుటకు రాట్నము చేబట్టవలెనని ఒక తీర్మానంద్వారా ప్రజలు హెచ్చరింపబడిరి. మాతృభాషద్వారా విద్య మన్నగు పాత తీర్మానములు పునశ్చరణ చేయబడినవి.

రాజకీయ ఖైదీల విడుదల

రాజకీయనిర్బంధితులను కొందరిని విడుదల చేసినందుకు ప్రభుత్వమునకు కృతజ్ఞత తెల్పుచూ మిగతావారినికూడ వదలవలెనని ప్రభుత్వము కోరబడినది. నిజాం సాగరుదండీ ప్రాజెక్టులక్రింద భూములకు సంస్థానవాసులు గానివారిని వలస లేకూడదని ప్రభుత్వము కోరబడినది. వ్యవసాయ పశుచికిత్స శాఖలవారు దేశభాషలద్వారా ప్రజల కుపయోగకరమైన పద్ధతిని తమ ప్రచారము కొనసాగించునట్లు చేయవలెనని ప్రభుత్వము కోరబడినది.

ఈ సమావేశములో ఎక్కువ వివాదాస్పదములై చర్చకు వచ్చినవి మూడుతీర్మానములు.

ఆదిలాబాదు ఎన్నికలు

మొదటిది ఆదిలాబాదు ఎన్నికల విషయము. కార్యకర్తల ఉత్సాహభంగము కాకుండుటకును, జిల్లాసంఘము నిర్జీవముగా నుండుటవల్లను ఆదిలాబాదుజిల్లా ప్రతినిధుల ఎన్నికలు అంగీకరించి, వారిసభలో పాల్గొన నీయవలసినదని శ్రీ రావి నారాయణ రెడ్డిగారుకోరిరి. ఎన్నికలు సక్రమముగా జరుగలేదనియు, స్థాయిసంఘమునకు రావలసినరుసుము సరిగా రాలేదనియు క్రిందటిసంవత్సరము అవకాశ మిచ్చినను, ఆదిలాబాదువారు ఈ సంవత్సరానికి మరల ఆ పోటీ కోరుట సమంజసము, కాదని రెండవ పక్షము వారు వాదించిరి. తీర్మానము ఓడిపోయినది.

రాజ్యాంగ సంస్కరణము

రెండవతీర్మానము రాజ్యాంగసంస్కరణల విషయము.

రాజ్యాంగ సంస్కరణములను గూర్చి ఈ క్రింది తీర్మానం ప్రతిపాదింప బడెను:—

రాజ్యాంగ సంస్కరణములు ప్రకటించబడి 4 సం॥ అయినది. ప్రాంతీయ మహాసభలను, ఆసంతృప్తి తెలిపి నిరాకరించియుండెను. ధర్మవరం మహాసభలో కొన్ని సవరణలు సూచించబడెను. కాని ప్రభుత్వమువారు తమ విధానములో మార్పే మియు ప్రకటింపలేదు. రాజ్యాంగ సంస్కరణములలో అంతర్భాగములను, జిల్లాకౌన్సిళ్లు, సలహాసంఘములు అమలులోకి తేబడినవి. కావున ఈసభవారు ప్రభుత్వ ఈవైఖరికి తమ సమ్మతిని ప్రకటించి ధర్మవరముమహాసభలో అంగీకరింపబడిన తీర్మానమును ఉపసంహరించుకొన్నారు.

మరియు హైదరాబాదురాష్ట్రమును కూడ యుద్ధ పరిస్థితుల ప్రభావములో ఆవరించి ఆహారపదార్థముల నిత్యజీవిత ఆవశ్యకముల ధరలు హెచ్చు పెరిగినందున ప్రజలసంక్షోభమునకు కారణమగుచున్నది. కావున యుద్ధకాలములో ఈసమస్య పరిస్థితులను ఎదుర్కొనుటకును, ఫాసిస్టు దుండగీళ్లు దాడులను శక్తివంతముగా ఎదుర్కొనుటకును ప్రజావిశ్వాసము పొందిన మంత్రివర్గ నియామకము అవసరమని ఈసభవారు అభిప్రాయపడుచున్నారు. కావున జాతీయప్రభుత్వమును నిర్మించుకొనవలెనని ఈసభవారు హైదరాబాదు ప్రభుత్వమును కోరుచున్నారు.

తీర్మానంపై చర్చ

దీనిని శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు ప్రవేశపెట్టుచు దీర్ఘమును, గంభీరమును ఉత్తేజకరమునగు ఉపన్యాసము గావించిరి. కామ్రేడు ఆలంగారు దీర్ఘమగు సవరణ రెండవభాగమునకు బదులుగా ప్రవేశపెట్టిరి. సవరణలో దేశ-అంతర్జాతీయ పరిస్థితుల వివరించుతూ-జాతీయ ప్రభుత్వము కోరుచు — అట్టి జాతీయ ప్రభుత్వములో అంజుమన్ ఇత్తెహాదుల్ ముసల్మీనువారికి 50 వంతులు – ఆంధ్రమహారాష్ట్ర కర్ణాటక కాన్ఫరెన్సులవారికి మిగతా 50 వంతులు సీట్లు ఉండవలెనని జాతీయ స్వరూపము నిర్వచింప బడెను.

ఈ సవరణను ప్రతిఘటిస్తూ అసలు తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీ మాడపాటి రామచంద్రరావు గారు మాట్లాడిరి. ఈ సవరణ ఏ ఫాసిస్టు దుండగాలను అరికట్టాలని మనం అంటున్నామో-అట్టి దురాగతాలను తీసుకు వస్తుందనియు, కామ్రేడు ఎసోసియేషన్ వారు జాతీయ ప్రభుత్వం ఏర్పరచినాతమకు అభ్యంతరం లేదనియు, బాహ్యతాయిత ప్రభుత్వ సూత్రముల నంగీకరించక – ముసల్మానేతరులందరు బానిసలుగా ఉండుటకే పుట్టిరనియు, తాము ఉచ్చకోటికి చేరినవారమను అంజుమన్ ఇత్తెహాదుల్ ముసల్మీనువారికి నూటికి 50 వంతులు యిచ్చి ఏర్పరచిన ప్రభుత్వం నేతిబీరకాయవలె, పెరుగు శోటకూరవలె జాతీయప్రభుత్వంగా ఉండనని హనుమంతరావుగారు ఉద్రేకపూరితమైన ఉపన్యాసమొసగిరి.

శ్రీ రావి నారాయణరెడ్డిగారు సవరణను బలపరుచు మాట్లాడిరి. సవరణ అంగీకరించినంతనే ప్రభుత్వమువారు జాతీయ ప్రభుత్వ మేర్పరచెదరని తమ ప్రతికూలురు భావించుతున్నట్లు ఉన్నదనియు, నిత్యము-ప్రజలవైపు గాక ప్రభుత్వంవారిపైనవే కండ్లు పెట్టుకొని ఉండువారట్లు భావించుటలో వింతలేదనియు, ప్రజలలో ఐక్యత ఏర్పరచుటానికి యీ సవరణతో కూడిన తీర్మానము తమకు నినాదముగా (Slogan) పనికి వస్తుందనియు, తమది విప్లవకరమైన సవరణగా అంగీకరిస్తున్నామని చెప్పుచు సవరణ అంగీకరింప ప్రతినిధుల కోరిరి.

సవరణ ఓడిపోయినది.

రైతు సమస్యలు

మూడవ తీర్మానము — రైతుసమస్యలు. రైతుసమస్యలవిషయమై రెండు పక్షములవారికి భిన్నాభిప్రాయము లేకుండెను. కాని రైతుపైన పన్ను భారము తగ్గించి దానిని పూర్తి చేసుకొనుటకు ఆదాయపు పన్ను విధింపవలెనని శ్రీ బద్దం ఎల్లారెడ్డి గారు ప్రతిపాదించిన సవరణయే చర్చకు కారణమయ్యెను.

తీర్మానాన్ని శ్రీ మాదిరాజు రామకోటేశ్వరరావు గారు ప్రతిపాదించిరి. వారు ఎల్లారెడ్డిగారు తెచ్చిన తదితర సవరణల నంగీకరించిరి. ఆదాయపు పన్ను విషయమై ప్రత్యేకతీర్మానము తీసుకువచ్చిన బాగుండునని యీ, దొడ్డిదారిని దానిని ప్రవేశపెట్టుటకు తాము అంగీకరించజాలమని ఆ సవరణ నంగీకరింపక ప్రతిఘటించిరి. వాదోపవాదాలు చెలరేగినవి. ఇంతకూ క్రిందటిసభలలోని రైతుసమస్య తీర్మానములలో ఆదాయపుపన్ను విధింపబడవలెనని గలదు. ఈ సవరణ కూడ ఓడిపోయినది.

స్త్రీ పునర్వివాహాలు

మహిళాసభలో చర్చ

మంగళవారము సాయంకాలము మహిళా మహాసభ, మహాసభపెండాలులో సమావేశమైనది. దాదాపు 16 తీర్మానములు చేయబడినవి. ఎక్కువ చర్చకు పాల్పడ్డతీర్మానం "మింగుడు పడలిపెట్టినవారికి మరల పెండ్లి చేసుకొను హక్కును" గురించినది.

పునర్వివాహ తీర్మానము

"దేశములోని లక్షలాది పతిపరిత్యక్తుల అభాగ్యదశను పరికించి, వారు తిరిగి వివాహ మాడునట్లు 'హిందూలా'ను సవరింపవలసినదిగా ప్రభుత్వమువారినిఈ సభవారు గోరుచున్నారు."

తీర్మానమునకు అనుకూలముగా శ్రీమతి రంగమ్మగారు మున్నగు నాయకురాండ్రు మాట్లాడిరి పతిపరిత్యక్తుల కష్టాలు కళ్లకట్టినట్లు వర్ణించిరి. కాని లాభము లేకపోయినది. తీర్మానమును ఎక్కువమంది విద్యార్థినులు ప్రతిఘటించిరి.

పునర్వివాహాధికారము నిచ్చినచో భర్తలు బహుభార్యలవాత ఇంకొకరిని వదలిపెట్టుట సంభవించుననియు, పురుషులకు కూడ ద్వితీయవివాహము చేసుకొను హక్కు లేకుండ చేయవలెనని తీర్మానము భారతజాతికి అవమానకరమనియు శ్రీమతి సంఘం లక్ష్మీబాయమ్మగారు మున్నగువారు వాదించిరి.

ఆధ్యక్షురాలగు శ్రీసీతాకుమారిగారు తమ అధ్యక్షస్థానమును కొద్దికాలము శ్రీమతి రంగమ్మరెడ్డిగారి కిచ్చి చర్చలో పాల్గొనగోరిరి. కాని పక్ష్యులంగీకరించలేదు. తీర్మానమునకు అనుకూలముగ తక్కువ ఓట్లు వచ్చినవి.

స్త్రీలలో విద్యాభివృద్ధి వివాహసంస్కరణము మున్నగువిషయములపై సంబంధించిన తీర్మానములు ఆమోదింపబడుటతో సభ ముగిసెను. (స్వ. వి.

భీమవరంలో బాడ్మింటను పోటీ పందెములు

భీమవరం 28:— ఈ పురములో వర్తక ప్రముఖులైన శ్రీ మానేపల్లి నాగేశ్వరరావు గారు స్థాపించిన పార్థసారథి యంగ్ మెన్స్ క్లబ్‌లో ఇప్పటికి వారమురోజులనుండి జరుగుచున్న, బాడ్‌మింటన్ పోటీపందెములలో అయిదుసెట్లతో ఆడబడు ఆటల నిన్నటితో పూర్తిఅయినవి. భీమవరంపేరున ఆడిన, శ్రీ వెంకటేశ్వరరావు, ధర్మరాజు, పులవర్తి వెంకటరామయ్య, భామ, మరియొకరున్ను, పేరూరువారిని అయిదుసెట్లతో ఓడించినారు. డబుల్స్ పందెములు ఇంకనూ జరుగుచున్నవి. ఈ పందెములలో, తూర్పు పడమర గోదావరిజిల్లావారున్ను, కృష్ణాజిల్లావారున్ను మాత్రమే, పాల్గొనియున్నారు. (స్వ. వి.)

నిమ్నజాతుల సలహా సంఘాలు

సమష్టిసమావేశం రామచంద్రపురంలో జరుగును

గూడూరు రామచంద్రుడుగారు మాకిట్లు వ్రాయుచున్నారు:—

నిమ్నజాతుల అభ్యుదయము నిమిత్తము ప్రభుత్వమువారు చాల సహాయముచేయుచున్నారు. ఆయా జిల్లాకలెక్టర్లకు ఆ విషయమై సలహాయిచ్చుటకు యీ మధ్యసలహా సంఘములు యేర్పరచినారు. వాని మెంబర్లను సర్కారువారు నియామకము చేకురువానికి అభిప్రాయము వ్యక్తపరచుట తప్ప వోటునధికారమేమియు లేదు. ఆ యభిప్రాయములు సలహాలు అధికారులు అంగీకరింపవచ్చును, లేదా త్రోసివేయవచ్చును. రాష్ట్రసలహాసంఘముపంగతియు అంతే.

అట్లయ్యిన జిల్లాసలహాసంఘము లన్నియు తమ తమ కార్యక్రమములను గూర్చి కూడవలుకొని కొన్ని సామాన్యనిర్ణయములకు వచ్చి, అవి అమలులోనికి వచ్చునట్లు ప్రయత్నించినయెడల పేద ప్రజలకు యెక్కువ ప్రయోజనము చేకూరగలదని పెద్దల భావము. ఆయాజిల్లాలలోని నిమ్నజాతుల ప్రత్యేక అవసరములు గమనించుట ఆయాసంఘముల ముఖ్య కర్తవ్యమే అయినను, నిమ్నజాతుల విశాల అభ్యుదయమునకు సంబంధించు సామాన్యవిషయములు గూడ వారు ఆలోచించుట ధర్మము.

రామచంద్రపురంలో సమావేశం

పైజెప్పినరీతిగ సంప్రదింపు - నిర్ణయములకు అవకాశముల గల్గించి వారిప్రయత్నములు యేకోన్ముఖమొనర్చుటకుగాను ఆయా జిల్లాసంఘముల సభ్యులందరను సమావేశమగుటకు యేర్పాటు జరిగినది. రేపు జూన్ 12, 13 తేదీలలో తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురములో ఆదిమాంధ్రసభ జరుగనున్నవి. అందుకు ఆదిమాంధ్ర, ఆదిద్రావిడనాయకులు పలువురు వత్తురు. ఆ సందర్భములో 13 వ తేదీని జిల్లా లేబరు సలహాసంఘాల సమావేశముగూడ జరుప యిప్పటికి నిశ్చయమైనది. ఇందేమైన మార్పు అవసరమైతే తిరిగి ప్రచురమగును. ప్రతివారికి ఆహ్వానములు పంపసాధ్యముకాకపోవచ్చును, పంపినను గైర్విలియా అనుటయుకద్దు. కనుక యీప్రచురణమే ఆహ్వానముగ దయతో అంగీకరించి, ఆయాసంఘాల సభ్యులందరును సమావేశమునకు విచ్చేసి, అయ్యది సఫలము చేయగోరెదను.

రాష్ట్రములలోని సంఘముల సభ్యులందరును గూడ బహుశః చెన్నపురిలో ఆప్రకారము రేపు జూన్ ఆఖరులోపున సమావేశమగునట్లు యేర్పాటు జరుగును. ఈ రెండు సమావేశములకును లేబరు నిమ్నజాతులకు సంబంధించిన ప్రభుత్వసలహాదార్లు, లేబరు కమిషనరు, జిల్లాలేబరు అధికారులు, రాష్ట్రసలహాసంఘసభ్యులు - మొదలగు వారినికూడ ఆహ్వానించుట జరుగును. వారందరును దయచేసి తగు సలహానిచ్చి, వారిజ్ఞాన - అనుభవముల ప్రయోజనము సమావేశమునకు లభింపజేయ ప్రార్థితులు.

నెల్లూరులో సావర్కరుజన్మదినోత్సవం

నెల్లూరు, మే 29:— నిన్న వినాయక దామోదర సావర్కరుగారి జన్మదినోత్సవము నెల్లూరులో అతి వైభవముగా జరిగినది. షుమారు వేయిమంది బీదలకు అన్నప్రదానము గావించిరి. సాయంకాలము శివాజీ వ్యాయామ మండలి నుండి సంతపేట, బజారు, ఆచారివీధి, ట్రంకురోడ్డు, పురమందిరమువద్దవరకు సావర్కరుగారి పటమునకు గొప్ప వుత్సవము జరిగినది. పురమందిరమున శ్రీ ముంగమూరు విశ్వనాథరావుగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగినది. ఆ సభలో దాసు త్రివిక్రమరావు, పైడా సుబ్బరామయ్య, కె. రామబాధింగార్లు సావర్కరుగారి జీవితమును గూర్చి ఉపన్యసించిరి. అంగర్లుమూయబడినవి. (స్వ. వి.)

నర్సరావుపేట యువజనసభ

నరసారావుపేట, మే 29:— "జూన్ నెల ది 5, 6 వ తారీకులలో నరసరావుపేట రెండవ యువజన ప్రతినిధుల సభయున్ను వైజ్ఞానిక సభయున్ను చిలకలూరిపేటలో జరుగును." అని ఆహ్వాన సంఘాధ్యక్షుడు వ్రాయుచున్నాడు.

తిరుపతికి మొదటి తరగతి కళాశాల

దేవస్థానం కమిటీ తీర్మానం

తిరుపతి, మే 29:— నిన్నటిదినము తిరుమల తిరుపతి దేవస్థాన కమిటీ సమావేశము, కమిటి అధ్యక్షులు శ్రీ వి. రఘునాథరెడ్డిగారి అధ్యక్షతక్రింద జరిగెను. తిరుపతిలో మొదటి తరగతి కళాశాల ఏర్పరచుటకు తీర్మానించి, అట్లు యేర్పరచుటకు తిరుమల తిరుపతి దేవస్థాన చట్టమును సవరణ చేయునట్లుగా ప్రభుత్వమును కోరుచు తీర్మానము చేయబడెను.

ఇతర తీర్మానాలు

తిరుపతి సంస్కృత కళాశాల భవనమును జిల్లాయంతటకును సప్లయి చేయుటకు గాను ఆహారపదార్థములను వుంచుటకు ప్రభుత్వమునకు యివ్వబడెను.

ఈ దినం జరిగిన సమావేశములో ఈ సంవత్సర బడ్జెట్ ఆమోదింపబడినది.

తిరుపతి దేవస్థాన పాఠశాలకు శ్రీ యం. ముత్రాం రెడ్డిగారిని ప్రధానోపాధ్యాయులుగా కమిటివారు నియమించిరి. వేలూరు పాఠశాలకు శ్రీ యస్. రాధాకృష్ణ అయ్యర్ ప్రధానోపాధ్యాయునిగా నియమించబడిరి.

రావుసాహెబ్ శ్రీ కె. రంగయ్యనాయుడుగారిని దేవస్థాన చేపాక్కారుగా నియమించిరి. (స్వ. వి.)

భీమవరం పంచాయతీబోర్డు హీటింగు అడ్జర్నమెంటు

భీమవరం, మే 28:— నిన్నటిరోజున పంచాయితీబోర్డుమెంబర్ల అసాధారణసమావేశము శ్రీ సుంకర కనకం (అధ్యక్షులు) గారి అధ్యక్షతను బోర్డు ఆఫీసులో జరిగెను. మెమ్యూలు రేటు ప్రకారము పంచాయతీ ఏరియాలో చెరువులకు నీళ్లు పెట్టించి పనులు చేయించబడెననియు, అందుకుగాను సుమారు రు 6,000 వేల రూపాయలపై చిలుకుసొమ్ము శాంక్షనుచేయుచు రలసినదగా, అధ్యక్షులుపెట్టిన మోటునుగురించి తీవ్రచర్చ జరిగినది. వైస్ ప్రెసిడెంటు గారైన శ్రీ ద్రోణంరాజుకృష్ణమూర్తిగారున్ను మరికొందరున్ను ఈ ఖర్చును ఆక్షేపించుచు మీటింగు అడ్జర్నుచేయవలసినదనిన్ని కోరిరి. తక్కిన మెంబర్లందరూ కూడ వైస్ ప్రెసిడెంటుగారితో ఏకాభిప్రాయులైరి. ప్రెసిడెంటుగారు మెంబర్లయొక్క అసమ్మతి అభిప్రాయమును రికార్డుచేస్తూ మీటింగును అడ్జర్నుచేసిరి. (స్వ. వి.)

భీమవరంతాలూకాలో కలరా

భీమవరం, మే 27.— భీమవరంతాలూకాలోని, తోలేరు, కాళ్ల, చెరుకువాడ, సిద్ధాపురము, అర్జునూరు, వగైరా గ్రామములలో కలరావ్యాధి వ్యాప్తమైనట్లు, కొంతమంది వ్యాధిసలల మరణించినట్లు తెలిసినది. మరియు, ఉండి, కోలచపల్లి, చిలుకూరు, కుప్పనపూడి, నరసాపురం, యండగండి గ్రామములయందు కూడ కలరా వ్యాపిస్తుండినట్లు తెలిసినది. పశ్చిమగోదావరి జిల్లా హెల్తు ఆఫీసరుగారు ఈ గ్రామములలో కొన్నింటిని చూచినారు. (స్వ. వి.)

బరంపురం ఆంధ్రసాహిత్యమండలి

బరంపురం, మే 27:— పై మండలివారు గత దినము ఆంధ్రభాషాభివర్ధనీసమాజములో శ్రీ పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారి అధ్యక్షతను సమావేశమైరి. శ్రీ నాభి జగన్నాథరావుగారి "త్యాగరాజు"ను గూర్చి వారిసంగీతమునాహిత్యముతో జోడిస్తూ ఎన్నో యాత్మవిషయములు ఎగుకపరచిరి. విమర్శకులు శ్రీ వి. వీరరాఘవస్వామిగారు చెన్నార్డుసాగారి ఏకాంకనాటక మొకదాని నమసరించి తాము తెలిగించినకథను శ్రావ్యముగ విపించిరి. (స్వ. వి.)

గుంటూరు తాలూకా యువజన మహాసభ

మే 27:— పై మహాసభ రెండవ సమావేశం తాళ్లూరుగ్రామంలో ఈ నెల 7, 8 తేదీలలో జరుగును. మహాసభతోపాటు ఆటలపోటీలు, వైజ్ఞానికపోటీలుకూడ జరుపబడును. సన్నాహసంఘానికి అలూరి లింగయ్యగారు అధ్యక్షులుగను, పరికాటి నరసింహారావుగారు కార్యదర్శిగను ఎన్నుకోబడిరి. (సం. వి.)

శ్రీ పెద్దాడ రామచంద్రరావుగారు

భీమవరం, మే 28:— ఇటీవల పోలీసువారిచే అరెస్టుచేయబడిన శ్రీ పెద్దాడ రామచంద్రరావుగారిని డిటెన్యూగా, రాయలేలూరు పంపిరి. (స్వ. వి.)

వత్తికొండవార్త - సవరణ

మే 26 తేదీన ప్రకటించిన - వత్తికొండ వార్తలోని కీ॥ శే॥ జనాబ్ ఇ. బడేసాహేబుగారు వత్తికొండతాలూకా దేవనకొండ గ్రామవాస్తవ్యులని పాఠకులు దిద్దియగోరెదము.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మే 31:—

(531 పా॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషీన్ పప్పు	90-12-0	91-8-0
,, ,, ,,		

తిరుచెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కుర్కరకం స్టాకులేదు

ఎక్స్‌పెల్లర్	181-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	17-12-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు	
కర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం	220-0-0

చక్కెర

కాన్పూరు	44 8 9	44-12 9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 31:— 1-0 గం

పవరను 1-కి (టోకు ధర)	59-8-0	
పవరను 1-కి (చిల్లర ధర)	59-12-0	
పెట్లా బంగారు (తులం)	84-0-0	
గోల్డు మూసా తులము 1-కి	83.2-0	
కేమవెండి తులము 100-కి (రాడి)	124-0-0	
వెండి తులం 1-కి	1-5 0	

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, మే 31:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట)	రు. అ. పై.
64/2 నిప్పాన్ చలవరకం	48-0-0
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150 (ఏ) స్టాకులేదు
(150 నెం. 1) జోతి	,,
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు)	
జపాను రెయాన్ నూలు	స్టాకులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	,,
40 నెం. (5పా॥కట్ట) బూడిదరంగు	19-0-0
50 నెం (5పౌనులు) బూడిదరంగు	33-0-0
40 నెం (5 పౌనులు)	55-0-0

(కోయంబత్తూరు మిల్లునూలు)

మదరాసు ధరలు

30 కొచ్చిన్ (10 పా॥ కట్ట)	27-0-0
20½ కంబోడియా (10 పా॥ కట్ట)	26-0-0
40 నెం రంగవిలాస్ (10 పా)	స్టాకులేదు
40 నెం కామధేను (10 పౌను)	37-0-0
40 నెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు
60 నెం పయనీరు (5 పా)	33-0-0
60 నెం కొత్తారి	32-0-0
60 నెం ఇతర రకాలు (5 పా)	32-0-0
60 ఎస్. నెం కొచ్చి (5 పా)	స్టాకులేదు
80 నెం. పయనీరు (5 పౌనులు)	స్టాకులేదు
80 నెం.	58-0-0
100 నెం. పయనీరు ,,	స్టాకులేదు
,, ,, ఇతర రకాలు	,,
28 నెం (10 పా)	32-0-0
30 నెం ,,	33-0-0
32 నెం ,,	34-0-0

ఆంధ్రదేశ వార్తలు

బరంపురం

మే 27:— కాంగ్రెస్‌వాదియు, ఎక్సు, న్యూనిసిపల్ వైస్ చేయిర్మెన్‌యు అయిన శ్రీ సమ్మడిశెట్టి రామమూర్తిగారి యింట వివాహమహోత్సవము జరిగెను. ఏతత్సందర్భమున తేనీటివిందొసంగిరి. (స్వ. వి.)

పాలవర్సు

మే 28:— మొన్నటిదినం స్థానిక నారసింహ సంస్కృతాంధ్ర హిందీవిద్యాలయం వార్షికోత్సవం పండిత అన్నె కేశవార్య శాస్త్రిగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ అడవి బాపిరాజుగారు చిత్రకళను గూర్చి ఉపన్యసించిరి. (సం. వి.)

భీమవరం

మే 27:— నిన్న ఉదయము చిత్రకారులు శ్రీ అంకాల వెంకటసుబ్బారావుగారు శ్రీ॥ సి॥ అరవిందా దేవికిని (చిత్రకారిణి), భట్టిప్రోలు వాస్తవ్యులు శ్రీ ఇన్నమ్మసేని రాఘవరావునాయుడుగారి పుత్రులు చి॥ వెంకటనారాయణరావునకును, వివాహము భీమవరములో అత్యవైభవముగా జరిగినది. (స్వ. వి.)

శ్రీ కోదండరామరెడ్డిగారికి విరోలు

నెల్లూరు, మే 30:— శ్రీ వంగల్లు కోదండరామిరెడ్డిగారు ఫిరోలు మీద నెల్లూరునకువచ్చిరి. (స్వ. వి.)

అంధ్రపత్రికసోమవారంమే నెల31, 1943

ఉచితము

డిజైను, కళాకాంతులలో స్వచ్ఛమైన బంగారానికి తీసిపోనటువంటి, మాన్యుగోల్డు ఆభరణాలను నిర్మీరికసమయంలో అక్షుతూ రోజుకు రూ. 10 లు సంపాదించుకొనండి. సరికొత్తి ఫ్యాషన్‌నగలు నాటుసుగల శాంపిలు పెట్టుకు, పోస్టేజి, ప్యాకింగులకు రు 0-11-0 ల స్టాంపులు పంపువారికి సప్లయి చేయబడును. ఏజన్సీమరతులు, క్యాటలాగు ఉచితము. F-1(2-85)

FEDERAL INDUSTRIES,
(A. P.) P. B. 330, Lahore.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్స్, రాజమండ్రి.

ప్రకటన

ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కమీషనును కూడ తగ్గించడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చడమైనది.

ఇట్లు

డాక్ట

ద.ఇ. ఫిల్ము వాణిజ్య సంఘం

వార్షిక నివేదిక

మదరాసు, మే 31:—

దక్షిణ ఇండియా ఫిల్మువాణిజ్య సంఘం 1948 మార్చితో అంతమయ్యే వార్షికనివేదిక యందు, ఆ ఏడాదిలో యీరాష్ట్రానందు ఫిల్ము పరిశ్రమకార్యం జరుగబడిందని పేర్కొనబడెను.

ఇండియా ప్రభుత్వంవారు ఫిల్ముల కొలత 11000 అడుగులకు మించరాదని, టెయిలరు 400 అడుగులకు మించరాదని ఉత్తరువులు చేసియుండిరి. ఆ కొలత 14000 వరకు ఎక్కువ చేయించాలని కోరుచు యీ సంఘంవారు ప్రభుత్వంవద్దకు రాయబారం పంపిరి. కాని యింతవరకు మార్పు జరుగలేదు. ముడి ఫిల్ము కూడ చాల తక్కువగానున్నది. కనుక జులయివరకు క్రొత్త ఫిల్ములకు సప్లయి చేయలేమని కడకు కంపెనీవారు తెలిపిరి. వచ్చేఏడాది ఎంత ఫిల్ము కావాలో ఇండియాప్రభుత్వంవారికి చెంబరువారు అంచనాలు యిచ్చిరి.

ఫిల్ములలో పాటలు రేడియోలో ప్రసారం చేయుచు కాపీరైటు గల ప్రాముఖ్యపరులకు రేడియో వారు ఏమీ రుసుము యిచ్చుటలేదు. ఆ విషయముగ చెంబరు కార్యదర్శి రేడియోఅధికారులకు విన్నవించి, యీకష్టం ఒకపాటకు రూపాయి చొప్పున యిచ్చునట్లు యేర్పాటు చేసెను.

ఫిల్ముల ప్రదర్శింపరాదని నిషేధింప ఉత్తరువులు తియేటరు యజమానులకు అవ్యవధిగ యిచ్చుచున్నందున యీ చెంబరు విన్నవించుకో , మదరాసు నగరంలో 24 గంటలు ముందుగను, యితరపూళ్లలో 48 గంటలు ముందుగా నిషేధపు టుత్తరువు జారీ చేయాలని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

ఈ యేడు 708 సినీమా ఆపరేటరు పరీక్షలో ఉత్తీర్ణులయ్యిరి. ఎలక్ట్రిసిటీ కరువు వలన మదరాసులో సినీమా ప్రదర్శనాల సంఖ్య తగ్గించాలని పోలీసుకమిషనరు ఉత్తరువుచేయగా యీ చెంబరువారు వాటిని ఎక్కువ చేయుచదగ్గిరి.

సత్యమూర్తిగారి ప్రశంస

శ్రీ॥ శ్రీ॥ ఎస్. సత్యమూర్తిగారి ఛాయాపటమును ఎవరో బహూకరించినది నిన్న సాయంకాలం లక్ష్మీపురం యాదవజన సంఘమునందు సి. ఆర్. శ్రీనివాసనుగారు బహిర్గత మొనరించిరి. శ్రీనివాసనుగారు పటము జారుదు కళ్లనీళ్లుపెట్టుకొని సత్యమూర్తిగారు ఇండియాకు స్వాతంత్ర్యం సంపాదించాలని ఎంతెంతో అభిలాష పడినారనియు, వారు విడిచిన కార్యం యితరులు పూర్తి చేయాలని చెప్పిరి. కె. ఎస్. రామస్వామి శాస్త్రిగారు, సంఘాధ్యక్షులు పటమును గైకొనుచు, సత్యమూర్తిగారి సేవ దేశానికి అవసరమయియున్న యీ సమయమందే వారు గతించుట విచారకరమని తెలిపిరి. శాసనసభా వ్యవహారములందు దిట్టయగు సత్యమూర్తిగారు కాంగ్రెసుచే ఉద్యోగస్వీకార తీర్మానమామోదింప జేసిరనియు, పూండి రిజర్వాయరుద్వారా మదరాసు పౌరులు వారిని ఆనుదినం స్మరించుచుండురనియు సి. ఆర్. పట్టాభిరామనుగారు తెలిపిరి. కల్యాణసుందరం మదల్యారు, పి. నాగరాజరావు, ఎస్. యజ్ఞనారాయణయ్యరు మున్నగువారలు గూడ సత్యమూర్తిగారి గుణములను కొనియాడుచు ఉపన్యసించిరి.

కాల్వల మరమ్మత్తు ప్రభుత్వమే చేయాలి

శ్రీ రుద్రవ్వారు రాములింగారెడ్డిగారు ఎం. ఎల్. ఎ. చెయ్యూరునుండి యిట్లు వ్రాయుచున్నారు:—

ఈ రాష్ట్రంలో పొలాలసాగునకు నీరుపయోగింపబడు చెరువు లెన్నోగలవు. వాటికి నీరు సప్లయిచేయు కాల్వలు సాధారణంగా మరమ్మతు లేక యుండును. ఆ కాల్వలను కుడిమరమ్మతు చట్టంప్రకారం రయితులే మరమ్మతు చేసుకోవాలని ప్రభుత్వంవారు రనడంవల్ల ప్రయోజనంలేదు. ప్రభుత్వగ్రామాలన్నింటిలో చెరువునుండి పొలాలకుపోయే కాల్వలమరమ్మతు రయితులే చేయించుచున్నారు. సప్లయి కాల్వల మరమ్మతు ప్రభుత్వంవారు చేయించి సాగుబడికి నీరులేని యిక్కట్లు తొలగించాలి. అట్లా చేసినచో "సస్యాభివృద్ధి" కార్యక్రమానికి గూడ తోడుగా నుండును.

గుంటూరులో కేసుల విచారణ

గుంటూరు, మే 29:—

శ్రీయుత పాల్. డి. విశ్వాశం (సబ్ డివిజనల్ సబ్ మేజస్ట్రేటు) గుంటూరు నిన్న శ్రీయుత సోమవరపు రామయ్య, పి. సూర్యప్రకాశరావు, వీర్లమీద కేసు రుజువు కాలేదని విడుదలచేసిరి.

పంపస్తుపుమూరు ఇంట్లో అరెస్టుకాబడిన టి. వెంకటసుబ్బయ్య, టి. కోటేశ్వరరావు గార్లకు, బెయిలియివ్వబడెను.

పొన్నూరు రామచంద్రరావుగారికి "బెయిలు" యివ్వలేదు, వారు జైలులో నున్నారు. (స్వ.వి.)

గొప్ప అవకాశం వ్యర్థమైంది

జోషీగారి ప్రకటన

బొంబాయి, మే 31:—

మళ్లీ ఒక గొప్ప అవకాశం వ్యర్థమై పోయింది. గాంధిమహాత్ముడు జిన్నాగారికి ఉత్తరం వ్రాయడం ఒకమాలీ ముందుకు వెళ్లడంవంటిదేగాని కాంగ్రెసుకున్నముస్లిం లీగుకున్న ఐకమత్యమును కలిగించే నిమిత్తం స్వయం నిర్ణయాధికారమును సరించి తాను జిన్నాగారితో మాట్లాడగోరుచున్నానని మహాత్ముడు యీ ఉత్తరంలో స్పష్టంగా వ్రాయకపోవడంవల్ల దీనిని జిన్నాగారికి పంపకపోవడానికి రాజప్రతినిధికి సందు దొరికింది. అని తెలుపుతు భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి పి. సి. జోషీగారి ఒక ప్రకటన చేశారు.

ఇది తన్నులోబడుచుకోవడానికి మరివక పన్నాగం అని జిన్నాగారన్నారు. జిన్నా గాంధీజీగార్లకు ఒకరిమీద ఒకరికి యిప్పటికిన్నీ సంపూర్ణ విశ్వాసం కలగలేదు. అందువల్లనే జాతీయ యేకభావం కలగడానికి యిచ్చుకుడా యీ అవమాన పిశాచం మళ్లీ ఒక ప్రతిబంధకంగా యేర్పడ్డది.

వెంటనే గాంధీజీని విడుదల చేయవలెను దేశంలో జాతీయ ప్రభుత్వమును యేర్పరచవలెను ఇందుకోసం కాంగ్రెసుపార్టీవారు స్వయంనిర్ణయ సిద్ధాంతానికి అంగీకరించి తీరవలెను. కాంగ్రెసు నాయకులందరిని విడుదల చేస్తేనెగాని ముస్లింలీగువారికి స్వయంనిర్ణయాధికారం లభించదు గనక కాంగ్రెసు నాయకులందరిని విడుదల చేసేనిమిత్తం ముస్లింలీగువారు కూడా గట్టి ప్రయత్నమును చేసి తీరవలెను అని దేశభక్తులైన కాంగ్రెసు ముస్లింలీగు నాయకులకు నచ్చచెప్పడానికి కమ్యూనిస్టుపార్టీ నాయకులు విసుగూ వేసటలేకుండా గట్టి ప్రయత్నం చేస్తూనేవుంటారు.

ముస్లింలీగువారిని యెంతకాలం వరకు యీ అవమాన పిశాచం వదలకుండా పీడిస్తూవుంటుందో అంతకాలం వరకున్నూ యిది దేశానికంతటికిన్నీ దారుణమైన శాపమే అవుతుంది. అంతేకాకుండా యిది దేశంలోవున్న ముస్లిముల కందరికిన్నీ కూడా అసహాయస్థితిని అధికమైన ఆశాభంగమును కూడా కలిగిస్తూనే వుంటుంది. ఇదివదిలేవరకు ముస్లిము మహాసంఘం వక్రమార్గానైనా ముందుకు పెట్టజాలదు.

ఇప్పుడు యిండియాలోవున్న సమస్త ప్రజలలోను నిష్కపటంగా సంపూర్ణ స్వాతంత్ర్యమును కోరేవారందరున్నూ అన్నిమతాలవారున్నూ అన్నిజాతులవారున్నూ కూడా సంపూర్ణమైనసోదరభావమును ఆయికమత్యం కలిగివుండవలెను. నిజమైన దేశాభిమానం కలవారికిప్పుడు యింతకంటె ముఖ్యమైన కర్తవ్యం మరేదన్నీ కూడాలేదు, అని జోషిగారు ముస్లిములకున్ను అన్నిమతాలవారికినీ వక విజ్ఞప్తిని (అపీలు) చేశారు.

ఉద్యోగుల మార్పు

మదరాసు, మే 31:—

మాస్టరుమను ఐ. సి. ఎస్. గారు రిజర్వ్యూబోర్డు 2 వ సభ్యులు జూను 1 నుండి 2 నెలలు సెలవు తీసుకొందురు. జె. బి. బ్రౌనుగారు సెలవునుండి వచ్చి వారిస్థానే 2 వ సభ్యునిగను ఏక్సైజు కమిషనరుగ పని చేయుదురు స్కాట్టుబ్రౌనుగారు 3 వసభ్యునిగను సివిలుసప్లయిసు కమిషనరుగనుండుదురు.

రా. బ., ఎస్ జె. జోసెఫ్‌గారు, బెజవాడ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీయరుగ నియమింపబడిరి. జె. ఎం. ఫ్రెడరిక్‌గారు బెజవాడ డివిజను చార్జికి మరలుదురు.

సి. వి. ఎస్. నరసింహారావుగారు అడిషనలు ఫామిను డివిజను ఎగ్జిక్యుటివు ఇంజనీరుగ నియమింపబడిరి.

వి. రత్నస్వామి పాండ్యనుగారు విజయనగరం స్పెషలు డివిజను ఎగ్జిక్యుటివు ఇంజనీరుగ నియమింపబడిరి.

ఆర్. కృష్ణమూర్తిఅయ్యరు సూపర్నెంటు లోకలు అడ్మినిస్ట్రేషను అసిస్టెంటు కార్యదర్శిగ నియమింపబడిరి.

డి. ఎం. డి. కరుగారు బళ్లారి ఫారస్టు అసిస్టెంటు కన్సర్వేటరుగారు జూను 17 నుండి 16 దినాలు సెలవొసంగబడిరి.

ఎస్. సి. గోపాలనాయాడుగారు శ్రీకాకుళం జిల్లా హెల్త్ఆఫీసరుగ నియమింపబడిరి.

ప్రభుత్వకార్యాలయ మార్పు

ఉదకమండలంలో యింతకాలం వుండిన ప్రభుత్వ కార్యాలయ (వానులెస్సంషియల్) శాఖలు మదరాసు మార్చబడినవి. రేపు 1 వ తేదీనుండి మదరాసు కోటలో తెరవబడును.

హరికథాకాలక్షేపం

నిన్న సాయంత్రం పర్ ముత్తా వెంకట సుబ్బారావుగారి ఇంట్లో, ఉభయభాషా ప్రవీణ శ్రీ ఎం. ఎస్. గణేశ్వరరావుగారు ఎం. ఎ. బి. ఇ. డి. భీష్మచిత్రాన్ని హరికథగ చెప్పారు. నగరంలోని పెద్దలనేకులు వచ్చారు. బులుసు సాంబమూర్తిగారు గణేశ్వరరావుగారిని ప్రశంసించారు. శ్రీయుతులు సుబ్బారావుగారు వారిని ఉచితరీతిని సన్మానించారు.

స్టాలిన్ లేఖ

(1-వ పేజి తరువాయి)

చైనాలో అభిప్రాయము

చుంకింగు, మే 30:—

స్టాలిను రాయిటరు విలేఖరి వ్రాసిన లేఖ మిత్రమండలివారి మిత్రత్వమును బలపరుచు సాధనమని చైనాలో కొనియాడబడుచున్నది. యుద్ధసమయమునందు మాత్రమే గాక, యుద్ధానంతర వ్యవహారములయందుగూడ యీమైత్రివలన కలుగుఫలితములు చాలముఖ్యమైనవి గాయుండునని తలపబడుచున్నది. అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీని రద్దు చేసినందుకు అంగీకారము తెలుపుచు, జపానుతో జరుగుచున్న పోరాటములో తోడ్పడుటకు వాగ్దానముచేయుచు, చైనీస్ కమ్యూనిస్టుపార్టీవారు ప్రకటన గావించియున్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ప్రకటన

బొంబయి, మే 30:—

భారతదేశము నందలి కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శియగు పి. పి. జోషీగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీని రద్దు చేయుటవల్లను, మార్షల్ స్టాలిను గావించిన ప్రకటన వల్లను భారత కమ్యూనిస్టు పార్టీకి బలము కలుగుచున్నది. దేశరక్షణకై దేశభక్తికల పార్టీల నన్నిటిని ఏకము చేయుటకై పార్టీవారు చేయుచున్న ప్రయత్నములకు గూడ బలము కలుగుచున్నది. దేశమంతయు బాల్చివిక్కుల మయమగునట్లయు భారతదేశ కమ్యూనిస్టులు మాస్కోనుండి ఉత్తరువు పొందుచుండి రనియు గావి పబడిన ఆరోపణలు, అనుమానములు పూర్తిగా తొలగిపోవును. మాతృదేశరక్షణకును, సోవియటు, ఇతర మిత్రమండలి రాజ్యములతో చేతులుకలిపి భారతదేశమునకు స్వాతంత్ర్యము చేకూర్చు ప్రయత్నమున అందరినికలియదీసికొనివచ్చుటకును యిది యెంతయు తోడ్పడును. స్టాలినుచేసిన చారిత్రాత్మకమగు ప్రకటనవల్ల అంతర్జాతీయ ఐక్యత కలిగి, తద్వారా ఫాసిస్టు బందిపోటు దొంగలపై విజయము, అన్నిజాతులవారికి స్వేచ్ఛయేర్పడును. ఇట్టి వ్యవస్థలో మన దేశస్థులు సముచితమగు స్థానము నలంకరింపగలుగుటకై కమ్యూనిస్టుపార్టీవారు ఈపని నిర్వహించుటకు కంకణము కట్టుకొనియున్నారు.

లేబర్ పార్టీ బాధ్యత

లండను, మే 31:—

నేటిరాత్రి లండనులో స్ట్రాబోర్డీ ప్రభువు యిట్లు చెప్పెను:—

అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీని రద్దు చేయుటలో గల అంతరార్థమును వివరించుచు మార్షల్ స్టాలిను హెరాల్డు కింగుగారికి నిష్కపటముగా లేఖవ్రాసెను స్టాలినుగారెంత నిష్కపటముగా తెలిపిరో అంత నిష్కపటముగానే బ్రిటిష్ అమెరికను అధికారులు స్టాలినకు ప్రత్యుత్తరము పంపవలసియున్నది. అమెరికాలో తుదిమాట చెప్పగలసినవారు కాంగ్రెసువారు. ఆ మెరికా మిత్రులు వివేకముతోను, ఉదారముగాను ప్రవర్తింతురని నమ్మవలెను. లండనులో లేబర్ పార్టీవారిపై చాల గొప్ప బాధ్యతయున్నది ప్రపంచశాంతి యేర్పడవలసినచో రష్యాతో సఖ్యభావమున నుండుటయు, సంధి చేసికొనుటయు అత్యవసరము.

రైల్వే రాకపోకలు

సెంట్రల్ యం. యస్. యం. రైల్వే

బండ్లపేరు బయలుదేరువేళ వచ్చువేళ

కలకత్తా మెయిలు సా. 5 23 ఉ. 8 50

గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్ ఉ. 7 40 రా 7 35

కుర్డారోడు ప్యాసింజరు రా. 7 40 ఉ. 12 10

నాత్తేరు ప్యాసింజరు ఉ. 8 50 రా. 7 15

బొంబాయి మెయిలు సా. 6 35 ఉ. 6 40

,, ఎక్స్‌ప్రెస్ ఉ. 7 30 సా 7 50

కేజీసుంట ప్యాసింజరు — ఉ. 9 50

బెంగ్లూరు మెయిలు రా. 8 15 ఉ. 6 20

బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్ మ. 10 35 మ. 4 40

బెంగ్లూరు ప్యాసింజరు ఉ. 6 0 రా. 10 0

బెంగ్లూరు ప్యాసింజరు రా. 9 5 ఉ. 6 0

అరోక్కణం ప్యాసింజరు సా. 5 30 —

యస్. ఐ. రైల్వే సెంట్రల్

నీలగిరి ఎక్స్‌ప్రెస్ రా. 8 0 ఉ. 6 55

మల-కో. ఎక్స్‌ప్రెస్ రా. 7 10 ఉ. 7 18

ఎగ్మూరు

ఇండోసీలోనుఎక్స్‌ప్రెస్ రా. 8 15 ఉ.7 40

మెట్టూరుప్యాసింజరు ఉ. 6 20 రా. 7 25

మధుర పాల్కా-ప్యాసిం రా. 10-45 ఉ.6-45

కార్డులైను

తిరుచినాపల్లి ఫా॥ ప్యా॥ — సా. 4 0

తిరువేంద్రంఎక్స్‌ప్రెస్ రా. 7 30 ఉ. 7 5

ధనుష్కోటి ఫా॥ప్యా॥ ఉ. 10 15 మ. —

బీచి

కంజీవరం ప్యాసింజరు సా. 5 55 ఉ.

ఆంధ్రమహాసభను బళ్లారిలో జరుపండి

అధ్యక్షులు సర్ విజయరాగారికి విన్నపం

తిరుపతి, మే 28:—

ఆంధ్రమహాసభ కార్యవర్గసభ్యులు పి. యస్. గురువారెడ్డిగారిట్లు వ్రాయుచున్నారు:—

ప్రస్తుతం రాయలసీమలో ఏర్పడియుండు ఉపద్రవపరిస్థితుల మూలంగా ప్రజలు చాలా కష్టదశలో వున్నారు కాబట్టి యీ సమయంలో మహాసభవారు రాయలసీమవారికి చేయవలసిన సహాయం ఎంతయినా వుంది. ప్రస్తుత పరిస్థితులను మహాసభవారు గమనించుటకును రాయలసీమవారి సహకార సానుభూతులను పొందుటకును రాయలసీమలో యేర్పడుటకై వా మహాసభ జరుపుట అవసరమని నా అభిప్రాయం ప్రస్తుతము మహారాష్ట్రులకును, ఆంధ్రులకును తగాదాలకు మూలకారణమగు బళ్లారి జిల్లాలో సభ జరిపిన యెడల ఆంధ్రరాష్ట్ర పరిషద్దు నిర్ణయములో గల ద్వేషభావములను పోగొట్టుకొనుటకు వీలగును. కావున మహాసభను బళ్లారిలో జరుపుటకు ఎంతయిన అవసరం. గనుక అధ్యక్షులు సర్ విజయరాగారు తక్షణం మహాసభను బళ్లారిలో ఏర్పాటు చేయుటకు తేదీ నిర్ణయించప్రార్థన.

రాయలసీమ కలుపునిధి

తిరుపతి, మే 30:—

1948 సంవత్సరం మార్చిసెలలో రాజమహేంద్రవరంలో సమావేశమైన స్థాయి సంఘసభలో మహాసభ తరఫున రాయలసీమ కలుపును గురించి విచారించి రిపోర్టు పంపుటకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. కాని ఆ కమిటీవారు చేసినదని, చేయుచున్నదని ఏమిటో బోధపడకున్నది. యీ విషయంగా అధ్యక్షులు శ్రీ సర్ విజయరాగారు మూకీభావం వహించియుండుట ఏ మాత్రం బాగులేదు. ఈ క్లిష్ట పరిస్థితులలో మహాసభ రాయలసీమవారికి సహాయం చేయకుండా వుంటే ఇక యెప్పుడండీ సహాయపడేది? కనుక తక్షణమే స్థాయి సంఘమును సమావేశపరచి రాయలసీమ కలుపునిధి ఏర్పాటుచేసి ఆంధ్రమహాసభ కర్తవ్యమును నిర్వహించి రాయలసీమవారి సహకారసానుభూతులను పొందగల రని విశ్వసించుచున్నాను.

100 మంది రాజకీయ ఖైదీల విడుదల

అహమదాబాదు, మే 30:—

గత 3 రోజులలోను అహమదాబాదులో సబర్మతీ సెంట్రలు జయిలులోనుంచి 100 మంది రాజకీయ ఖైదీలను వదిలేశారు. వీరిలో 72 మందిని 28, 29 తేదీలలోను 28 మందిని నేడున్ను వదిలారు.

అసెంబ్లీ ఎన్నిక ఓటరులకు సూచన

మదరాసు, మే 31:—

శ్రీమతి రుక్మిణీలక్ష్మీపతిగారు యిట్లు వ్రాయుచున్నారు:—

కేంద్రశాసనసభ ఉపయోగిక సందర్భమున ఓటరులు జాబితాలో పైవిలాసములు చాల మారియుండును. ఎవరు ఏ డివిజనులో ఓటు చేయాలనో 183 మాంటురోడునందు, ఎలిఫిన్‌స్టను తియేటరు ప్రక్కన్న కాంగ్రెసు ఎంక్వైరీ ఆఫీసునందు ఉదయం 8-30 నుండి 11-30 గం. లోగాను సాయంకాలం 4-8 గం. లోగాను తెలుసుకో వచ్చును.

పెట్రోలు చాలనందున, వోటర్లు కాలినడకనే వచ్చి కాంగ్రెసు అభ్యర్థులకు ఓటు చేసి, కాంగ్రెసుయందభిమానం ప్రకటించాలి.

"యూరపునకు యావదాఫ్రికా పిలుపు"

మిత్రసేనానుల సందేశము

లండను, మే 29:—

పై శీర్షికతో బి. బి. సి. వారు ఏర్పాటు చేసిన యూరపు వార్తా ప్రసారమునందు ఈ రాత్రి జనరలు స్మట్సు, జనరలు ఎయిసన్ హోవరు పాల్గొనిరి.

ఉత్తరాఫ్రికాయందు మిత్రమండలివారు ప్రదర్శించిన సమష్టి బాధ్యతను ప్రశంసించుచూ, మెడిటరేనియనును శత్రు హస్తముల నుండి తప్పించుట యూరపును స్వతంత్ర ప్రదేశముగా చేయుటలో ప్రథమ దశ యని తెలిపిరి. అడిసబాబా, ట్రిపోలి, ట్యూనిస్, బిజర్టా, గెలిచిన సైన్యములు ఒక గొప్ప పైనిక వ్యూహమును అనుసరించి ప్రవర్తించినవి. ఈ వ్యూహము యొక్క అంతిమ దశ యూరపుపై దండెత్తుటయే. దాని కొరకే ఆఫ్రికను యుద్ధము తలపెట్టి ముగించినది. జనరల్ ఎయిసన్ హోవరు మాట్లాడుతూకి ఉత్తరాఫ్రికా యుద్ధము మిత్రమండలి, అనేక అనుకూల ఫలితములు సాధించినదనియూ, శత్రువుయొక్క విశ్వాసమును కదలించి పారజైచినదనియూ తెలుపుచూ, బ్రిటిషు అమెరికను సైనికుల ధీపరాక్రమములను పొగడిరి.

రాజకీయనాయకుల వదలవలెను

అ. భా. కమ్యూనిస్టు కాంగ్రెసు కోరిక

బొంబాయి, మే 31:—

"భారతదేశపు భవిష్యత్తూ స్వాతంత్ర్యమూ, ప్రపంచ స్వాతంత్ర్యంకోసం నిరుపుడు సాగింపబడుచున్న పోరాటంమీద ఆధారపడియున్నవి. ఇది అలంకారార్థమున్న మాటగారు యథార్థం."

అ. భా. కమ్యూనిస్టుపార్టీ యొక్క ప్రథమ సమావేశమువారు నేడు ప్రకటించిన 12 వేజీల తీర్మానమునందు పైవిధముగ హెచ్చరించిరి. కార్మికసంఘములను, కిసాన్ సభలను నెలకొల్పవలె, మహిళా సమితుల స్థానింపవలెననీ, చాలా పెద్ద కార్యక్రమమును నిర్ణయించి, కమ్యూనిస్టులకొత్తివిజయనినాదాలను ఏర్పరచిరి. రాజకీయ నాయకుల వదలిపెట్టవలెననీ, ప్రభుత్వమువారిని కోరిరి జాతీయైక్యత కోసం దేశమంతటా ప్రచారం సాగింపవలెనని సూచించిరి.

పాట్నా, మే 29:—

నిన్నటిదినం పోలీసువారు బాంకీపూరులో సరస్వతిప్రెస్ కార్యాలయమును సోదాచేసిరి. ఈ సందర్భమున 8 మంది అరెస్టు చేయబడిరి. అరెస్టు చేయబడినవారిలో కొంతమంది విద్యార్థులున్నారు.

బొంబాయి షేర్ మార్కెటు

బొంబాయి, మే 29:—

గవర్నమెంటు సెక్యూరిటీలు

2¾%	1948-52	99-2-0
3%	1949-52	100-7-0
3%	1951-54	99-14-0
3%	1963-65	95-8-0
3½%	జి. పి.	94-0-0
3½%	1947-50	103-14-0
4%	1943	100-8-0
4%	1960-70	110-7-0
4½%	1955-60	114-2-0
5%	1945-55	107-6-0
5%	1946 డిఫెన్సు ఋణం	102-15-0

బ్యాంకులు

సెంట్రల్	65-0-0
ఇంపీరియల్ పూర్తిగా చెల్లింపబడ్డది	1750-0-0
డిటో కొంతభాగం చెల్లింపబడ్డది	437-0-0
ఇండియా	171-8-0
రిజర్వు	113-0-0

టెక్సు టైల్సు మిల్లులు

అహ్మదాబాదు అడ్వాన్సు	555-8-0
బొంబాయి డయ్యింగ్	1895-0 0
సెంట్రల్ ఇండియా	464-0-0
సెంచురి	822-0-0
కోలాబాలాండ్సు	235-0-0
గోకక్	362-0-0
ఇండియన్ స్లీచింగ్	238-0-0
కోహినూరు	856-0-0
ఫోనిక్సు	780-0-0
పోళాపూరు	9275-0-0
సింప్లెక్సు	332-8-0
స్వదేశి	560-0-0
విష్ణు	2825-0-0

మిశ్రమములు

ఆలాక్స్	845-0-0
బెజవాడ చక్కెర	237-0-0
బొంబాయి బర్మా (పాతది)	350-8-0
డిటో (కొత్తది)	120-0-0
బొంబాయి స్టీమ్	535-0-0
బొంబాయి ట్రామ్	152-0-0
బ్రిటిషు పెట్రోలు	2-0-9
సిండియా స్టీమ్	81-12-0
శివరాజపూర్	64-0-0
ఆంధ్రవ్యాలీ	1812-8-0
తాతాపవర్	1790-0-0
తాతాహైడ్రో	194-0-0
తాతాస్టీల్ డిఫర్డు	1970-0-0
డిటో ఆర్డినరి	399-0-0
ప్రేమ్‌కక్ ప్రిక్షన్	168-0-0
ఇండియన్ ఐరన్	35-4-0
బర్మాకార్పొరేషను	2-15-6
ఇండియన్ కాపర్	2-7-0

సిమెంటు

అసోసియేటెడు సిమెంటు ,,	235-0-0

ఇన్సూరెన్సు

న్యూ ఇండియా ,,	7-8-0

ప్రిఫరెన్సు

తాతా స్టీల్ మొదటి ప్రిఫరెన్సు	215-8-0
డిటో రెండో ప్రిఫరెన్సు	152-0-0

విద్యుచ్ఛక్తి వాటాలు

అజ్మీర్ ఎలెక్ట్రిక్	14-8-0
బొంబాయి సుబ్బర్బన్	151-4-0

సురాజిమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,

313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

రూ. 1000 బహుమానము

బుతుస్రావం

సెన్సోలైఫ్ పిల్సు ఏ కారణంవల్ల యెంతకాలం మయినా ఆగిపోయిన బుతుస్రావమునైనా ఒక్కరోజులో సరిచేసి, నెలనెలకు ముట్లు అయ్యేలట్లు కుదర్చగలదు. వెల రు. 5-8-0. బి. పి.. ఛార్జీ అదనం. సెన్సోలైఫ్ స్పెషల్: బాధ తక్కువ బుతుకాలమును తిరిగి సమకూర్చును. ఖరీదు రు. 12-4-0. 100% గ్యారంటీ.

జననిగ్రహం

దంపా: చిడ్డలు పుట్టకుండా వుండవాలికి సమర్థమైన, సురక్షితమైన మార్గం. ఇంగ్లీషుదాకా పూర్వకాలమందు. వెల రు. 3-4. శాశ్వతంగా చిడ్డలు పుట్టకుండుటకు పూర్వకాలమందు వెల రు. 7-4. బాగా గుణమియ్యకపోతే పైసా తిరిగి పంపివేయుటకు గ్యారంటీ. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపాలి. 3 (2-79)

ఈ మందులలో యేదైనా కనిపెడ్యూలవలని బుజువుచేసినవారికి రు. 1000 లు బహుమతి.

KAVIRAJ L. SINGHA B. R. V. B. (A. P. M.) Gwalimandi, LAHORE.

వేజీలు **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

1168

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగుకవనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసిది.

★ జీవిత భీమాకు ★

బాంబే మ్యూచుయల్

లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.

బాంబే మ్యూచుయల్ బిల్డింగు.

హార్నబిరోడ్, బొంబాయి.

ఇండియాలో పురాతన భీమా సంస్థ

చీఫ్ ఏజంట్లు: ఎస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,

బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్., సేలం.

ఉక్కు అలమారలు క్యాబినెట్లు



ఈ అలమారలు, క్యాబినెట్లు, అందరికి నచ్చేటట్లుగా, అనుభవశాలురైన, మెకానిక్కులచే, నాణ్యమైన మైల్డు ఉక్కు రేకులతో, తయారుచేయబడి, బలిష్టమైన తాళాలు అమర్చబడినవి. ఇవి నాణ్యదనములో ప్రశస్తమైనవి. ధరలు సరసము. రైల్వే కంపెనీలలోను, బ్యాంకులలోను, ఫరమలలోను విరివిగా వాడబడుచున్నవి.

పై వాటికి తెడికర అన్నిరకాల యంత్ర సామగ్రికి, ఇనపపెట్టెలకు, ఖజానాపెట్టెలకు, క్యాబినెట్లు వగైరాల భోగట్టాలకు వ్రాసి తెలిసికొనవచ్చును.

మెసర్సు. పి. నటేశ మొదలియారు

59, బ్రాడ్వే, ఫోన్: 2224, స్థాపితం 1914, మద్రాసు.

ఫౌండరీ:

నటరాజ ఇంజనీరింగు వర్క్సు అండ్ కండిమెంటు ఫ్యాక్టరీ,

5 & 17, లాయర్ చిన్నతంబి మొదలి వీధి, కొండితోపు, మద్రాసు. టెలిఫోన్: 3880

మెషినరీ బ్రాంచి ఆఫీసు:

17, ఎర్రబాలు చెట్టి వీధి, మద్రాసు.

టెలిఫోన్: 3245

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్తు బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురశువాకం.

దక్షిణ యిండియాలోను బొంబాయిలోను అన్ని ముఖ్యమైనచోట్లను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొంది చందా వేయబడి యిన్యూ చేయబడిన మూలధనము రు. 60,00,000

చెల్లించిన మూలధనము (26-3-43) రు. 27,41,390

రిజర్వు ఫండు (26-3-43) రు. 29,46,915

మొత్తం రాబడులు రు. 7 కోట్లకు పైగా

అన్నివిధములయిన బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

వివరములకు బ్యాంకు తాలూకు యే ఆఫీసుకైనను వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాలఅయ్యర్,

కార్యదర్శి.

"లివరైట్స్"

పిల్లల కడుపులో బల్లవ్యాధికి

స్టాకిస్టులు:—బాదా అండ్ కో, మదరాసు.
ప్రతిచోట కమిషన్ ఇంపరిచ్చు పరచును.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.